# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 03, ఫిబ్రవరి 2026 16 పేజీలు




2వ పేజీ...

## గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**ఎసిబి కి చిక్కిన రెవెన్యూ ఇన్ స్పెక్టర్**

**రైతు నుంచి 20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు**





# అభ్యర్థులకు.. బీఫామ్స్ అందజేత

**పలు మున్సిపాలిటీల్లో నేడు ఇవ్వనున్న బీఫామ్స్**

**బీఫామ్స్ ఇవ్వడంలో ముందంజలో బీజేపీ**

**నేడు నామినేషన్ల ఉపసంహరణ**

**ఇక వేడెక్కనున్న ప్రచారం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నేడు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. మంగళవారం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవాలి. ఆ తర్వాత వెంటనే అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారము పలు పార్టీల అధిష్టానాలు అభ్యర్థులకు బి ఫామ్స్ అందజేశారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో అభ్యర్థులు నామినేషన్లు అందుకున్నారు. ఎక్కువగా నామినేషన్లు పోటాపోటీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వేయడంతో వారిని బుజ్జగించి పోటీ నుండి ఉపసంహరించుకునేలా ఒకరు మాత్రమే రంగంలో ఉండేలా చేసిన కృషి ఫలించింది. దీంతో బి ఫామ్స్ అందజేసే అవకాశం కలిగింది.

సూర్యాపేటలో 48 వార్డులకు గాను 46 వార్డులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ బి ఫారంలు అందజేసింది. 25 వ వార్డులో కోడి శివ తనకు బీఫామ్ ఇవ్వలేదని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నారు. నిరసన తెలిపారు. దశాబ్ద కాలంగా కాంగ్రెసులో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న

2 లో..







2 లో..

# యాదగిరిగుట్టలో పాలన ఎవరిది...?

**అధికారుల గుప్పిట్లోనే పాలనపగ్గాలు**

**ఏళ్లు గడిచిపోతున్న నెరవేరని సీఎం హామీ**

**ఆలయ ట్రస్ట్ బోర్డు లో చోటు కోసంనిరీక్షణ చేస్తున్న ఆశావాహులు**

**అసెంబ్లీ సాక్షిగా వైటిడి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**II నెలలు గడుస్తున్న ముందుకు కదలని ఫైల్**

**గాడి తప్పుతున్న ఆలయ వ్యవహారాలు**

**పారదర్శకతపై భక్తుల ఆందోళన**

**భగ్గు మంటున్న యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు**

### 16 ఏళ్లుగా లేని ధర్మకర్తల మండలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గత 16 ఏళ్లుగా ధర్మకర్తల మండలి లేకపోవడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. రాష్ట్ర ంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన యాదగిరిగుట్టలో ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేకుండా అధికారులే సంపూర్ణ నియంత్రణలో పాలన సాగిస్తుండటంపై భక్తులు, హిందూ



2 లో..

# మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్**

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. ఫిబ్రవరి2**

మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల పిఓ, ఏపీవో ల కు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సుల ను తెరవడం, తర్వాఉదయం 7గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పి ఓ ఏ పి ఓ లకు వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లను గుంపులు గుంపులుగా అనుమతించకుండా క్యూ పద్ధతిలో వరుస క్రమంలో వచ్చే విధంగా పంపించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంకు ప్యాడ్ వంటివి అనుమతించవద్దని, మీడియా ప్రతినిధులకు పోలింగ్

# అభ్యర్థులకు బి ఫామ్స్ అందజేత

**(మొదటి పేజీ తరువాయి..)**

తనకు బీఫామ్ ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన తెలిపారు. ఎట్టకేలకు సూర్యాపేట మున్సిపాలిటీలో దాదాపు కాంగ్రెస్ పోటీ చేసే అభ్యర్థులకు బీఫామ్స్ అందజేసింది. ఎలాంటి బేధాభిప్రాయాలు రాకుండా సమన్వయపరిచి ఒక్కరే పోటీలో ఉండేలా సర్ది చెప్పి సమస్యను పరిష్కరించారు. భారత రాష్ట్ర సమితి , బిజెపి పార్టీలు బీఫామ్స్ అందజేశాయి. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులకు బిజెపి బీఫామ్స్ అందించింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేడు బి ఫామ్స్ ఇవ్వనుంది. జనసేన కూడా నేరేడుచర్లలో వార్డు అభ్యర్థికి బీఫామ్ అందజేసింది. నల్లగొండ జిల్లాలో ఆరు మున్సిపాలిటీ లు, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో 162 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డులు ఉన్నాయి. వివిధ పార్టీల అధిష్టానాలు బి ఫార్మ్ను అందజేసే పనిలో నిమగ్నమయ్యారు. కోదాడలో 35 వార్డులకు ఒకేసారి బీఫామ్స్ అందించనున్నారు. నేటి ఉదయం అందజేసే పనిలో పార్టీ అధిష్టానం ఉంది. పలు వార్డుల్లో పోటీ నెలకొనడంతో సమన్వయ కమిటీ సభ్యులు సర్ది చెప్పే పనిలో ఉన్నారు. మంగళవారం రాత్రి వరకు సమస్యను కొలిక్కి తీసుకువచ్చి నేడు 35 వార్డులకు పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్లు ఇవ్వనున్నారు. భారత రాష్ట్ర సమితి కూడా నేడు బీ ఫామ్స్ ఇవ్వనుంది. బిజెపి బీ ఫారం లు అందజేసింది. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. నేడు ఒకేసారి అందరి అభ్యర్థులకు బీఫామ్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుంది. భారత రాష్ట్ర సమితి కూడా నేడే ఇవ్వనుంది. వామపక్షాలైన సిపిఎం సిపిఐ, అదేవిధంగా బిజెపి బి ఫారాలు అభ్యర్థులకు అందజేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో కూడా నేడు బి ఫారాలు ఇవ్వనున్నారు. రెండు రోజులుగా తీవ్ర పోటీ నెలకొన్న వార్డుల్లో అభ్యర్థులను సమన్వయ పరిచే పనిలో ఉన్నారు. మంగళవారం రాత్రి వరకు సమస్యలను కొలిక్కి తీసుకువచ్చి నేటి ఉదయం అందరికీ బీఫారంలు అందజేస్తారు. నల్లగొండ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పలువురికి బీ ఫామ్స్ అందించారు. చండూరులో కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫార్మ్ను అందించారు. దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియాలో నేడు బి ఫారం లు అందించనున్నారు. ఒకేసారి అన్ని వార్డులకు బి ఫారం లు అందించేందుకు నిర్ణయించారు. రెబల్స్ ను బుజ్జగించి త్వరలో నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చి పోటీ నుండి విరమింపజేసి ఒక్కరే పోటీలో ఉండేలా చూస్తున్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరిం చుకున్నారు. ఇది ఇలా ఉండగా అభ్యర్థులు నేటినుండి ప్రచారం ముమ్మరం చేయనున్నం దున మైకులు, వాహనాలు ఉపయోగించు కునేందుకు అనుమతి తీసుకుంటున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు అనుమతి తీసుకున్న తర్వాతే వాహనాల, మైకులతో ప్రచారం చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు సదరు పనిలో నిమగ్నమయ్యారు. ప్రచారానికి కేవలము ఆరు రోజులు మాత్రమే సమయం ఉండడంతో అభ్యర్థులు ఏర్పాట్లలో మునిగితేలు తున్నారు. కాగా ప్రచారం వేగవంతం కానునందున పోలీస్ శాఖ అధికారులు, ఎన్నికల యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేసింది. జిల్లా సరిహద్దుల్లో, చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు జరుగుతున్నాయి. అక్రమంగా మద్యం, డబ్బులు రవాణా జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచింది. ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల నుండి వలసలు కూడా ప్రారంభమయ్యాయి. పలుచోట్ల కాంగ్రెస్ లోకి, మరి కొన్నిచోట్ల భారత రాష్ట్ర సమితి, బిజెపిలోకి చేరికలు కొనసాగుతున్నాయి. రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. అన్ని మున్సిపాలిటీలలో చేరికల పర్వం జరుగుతుంది. మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే. ఈనెల 9న సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగుస్తుంది. 11న పోలింగ్ జరుగుతుంది. 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారు.

# యాదగిరిగుట్టలో పాలన ఎవరిది...?

**(మొదటి పేజీ తరువాయి..)**

ధార్మిక సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఆలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసి, వైటీడీ తరహా వ్యవస్థ తీసుకువస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినప్పటికీ, దానికి సంబంధించిన ఫైల్ 11 నెలలుగా ముందుకు కదలకపోవడం విమర్శలకు తావిస్తోంది. హామీలు కాగితాలకే పరిమితమ య్యాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ధర్మకర్తల మండలి లేకపోవడంతో ఆలయ నిర్ణయాల్లో పారదర్శకత కొరవడుతోందని, ఆర్థిక వ్యవహారాలపై సముచిత పర్యవేక్షణ లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సంప్రదాయాలు, ఆచారాల విషయంలోనూ వివాదాలు తలెత్తుతున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డులో చోటు కోసం పలువురు ఆశావాహులు ఏళ్లుగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో వారి నిరీక్షణ కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో యాదగిరిగుట్ట ఆలయ వ్యవహారాలు గాడి తప్పుతున్నాయన్న విమర్శలు మరింత బలపడుతున్నాయి. ధర్మకర్తల మండలిని వెంటనే నియమించి, ఆలయ పాలనను ప్రజాప్రతినిధుల పర్యవేక్షణలోకి తీసుకురావాలని యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు భగ్గుమంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, సీఎం ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తుందన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవక్షేత్రంగా వెలుగొందుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పరిపాలనపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువైన ఈ దేవస్థానం ఎవరి ఆధీనంలో నడుస్తోంది..? అన్న ప్రశ్న రోజు రోజుకూ బలంగా మారుతోంది.

**పదహారు సంవత్సరాలుగా ధర్మకర్తల మండలి శూన్యం...**

యాదగిరిగుట్టకు గత పదహారు సంవత్సరాలుగా ధర్మకర్తల మండలి ఏర్పాటు కాకపోవడం గమనార్హం. దేవస్థానానికి సంబంధించి కీలక నిర్ణయాలన్నీ అధికారులే తీసుకుంటుండటంతో భక్తులు, హిందూ ధార్మిక వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ధర్మకర్తల మండలి లేకుండా దేవాలయ పాలన కొనసాగించడం సంప్రదాయాలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రభుత్వ హామీలు ,కాగితాలకే పరిమితం....**

యాదగిరిగుట్ట అభివృద్ధి పనుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా ధర్మకర్తల మండలి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ హామీ అమలుకు నోచుకోకపోవడంతో భక్తుల్లో ప్రభుత్వంపై నమ్మకం తగ్గుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మారినా పరిస్థితి యథాతథంగా కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ సాక్షిగా ప్రకటన ,ముందుకు కదలని ప్రక్రియ....యాదగిరిగుట్ట దేవస్థానం నిర్వహణ కోసం ప్రత్యేక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేస్తామని శాసనసభలో ప్రకటించారు. ఈ ప్రకటనకు పదకొండు నెలలు గడిచినా సంబంధిత దస్త్రాలు కార్యాలయాల మధ్య తిరుగుతూనే ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం వల్ల ఆలయ పరిపాలనపై అనిశ్చితి నెలకొంది.

**అధికారుల గుప్పిట్లో నేఆలయ వ్యవహారాలు....**

ధర్మకర్తల మండలి లేకపోవడంతో ఆలయ వ్యవహారాలన్నీ పూర్తిగా అధికారుల నియం త్రణలో కొనసాగుతున్నాయి. ఆలయ ఆదాయ వినియోగం, అభివృద్ధి పనుల కేటాయింపులు, కాంట్రాక్టుల మంజూరు, ప్రత్యేక పూజలు, కల్యాణాల నిర్వహఇలాంటి కీలక అంశాలపై ప్రజలకు స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పారదర్శకతపై భక్తుల సందేహాలు భక్తుల విరాళాలు, హుండీ ద్వారా వచ్చే కోట్ల రూపాయల ఆదాయం ఎలా ఖర్చవుతుందన్న విషయంపై స్పష్టమైన వివరాలు వెలుగులోకి రావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ధర్మకర్తల మండలి ఉంటేనే లెక్కలు ప్రజల ముందుకు వస్తాయని, ఆలయ వ్యవహారాల్లో పారదర్శకత పెరుగుతుందన్న అభిప్రాయం భక్తుల్లో బలంగా వ్యక్తమవుతోంది.

**ట్రస్ట్ బోర్డు కోసం ఎదురుచూపులు...**

ఆలయ ధర్మకర్తల మండలిలో చోటు కోసం రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన ఆశావాహులు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడంతో వారి నిరీక్షణ నిరాశగా మారుతోంది.

**గాడి తప్పుతున్న సంప్రదాయాలు..?...**

ధర్మకర్తల మండలి లేకపోవడం వల్ల ఆలయ సంప్రదాయాలు, ఆచారాలు పక్కకు నెట్టబడుతు న్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థానం పరిపాలన అధికార యంత్రాంగానికిపరిమితమవడంతో భక్తుల పాత్ర లేకుండా పోతోందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఇది ప్రభుత్వ కార్యాలయం కాదు.. పరమపవిత్ర దేవాలయం" అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని అధికారులు మాత్రమే నడపడం తగదని, తక్షణమే ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. యాదగిరిగుట్ట విషయంలో ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**ధర్మకర్తల మండలి ఏర్పాటు ఎప్పుడూ?.**

ప్రత్యేక అభివృద్ధి సంస్థకు ముహూర్తం ఎప్పుడూ? భక్తుల నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుంటుందా? అన్న ప్రశ్నలు యాదగిరిగుట్ట గుట్టపై మారుమోగుతున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికజిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఈఓ బిక్షపతి ,ట్రైనింగ్ నోడల్ అధికారి,చేనేత ,జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు

# గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**గుర్రంపోడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

గుర్రంపూడ్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ హకీమ్ ఓ రైతు నుండి 20వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. హకీమ్ ను అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు కార్యాలయంలో సుమారు రెండు గంటలపాటు విచారించారు. ఉట్లపల్లి శివారులోని 225/6 సర్వే నెంబర్ లోని ఒక ఎకరం 15 గుంటల భూమిని ఆన్లైన్లో పొందుపరిచేందుకు రైతు గోరేమియా రెవెన్యూ అధికారులను సంప్రదించాడు. దీనికిగాను 20 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా నెల క్రితం నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం నాడు రేంజ్ ఆఫీసర్ జగదీష్ చందర్ తన సిబ్బందితో గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయ ఆవరణలో రైతు నుండి ఆర్ఐ హకీమ్ 20000 రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఏసీబీ నల్గొండ రేంజ్ ఆఫీసర్ జగదీష్ చందర్ సూచించారు.

# ఇప్పట్లో మోక్షం లభించేనా..!

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో రేషన్ డీలర్ల నియామక ప్రక్రియ ఏళ్ల తరబడి ముందుకు సాగకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. జిల్లాలో ప్రస్తుతం 90కి పైగా రేషన్ డీలర్ పోస్టులు ఖాళీగా ఉండగా, వాటిని భర్తీ చేయడంలో సంబంధిత శాఖలు నిరక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖాళీ షాపుల స్థానంలో ఇంచార్జి డీలర్లతోనే వ్యవస్థను నడిపిస్తుండటంతో వినియోగదారులకు తప్పని తిప్పలు ఎదురవుతున్నాయి. షాపులు సకాలంలో తెరవకపోవడం, సరుకుల పంపిణీలో జాప్యం, తూకాల్లో తేడాలు వంటి సమస్యలు గ్రామగ్రామాన వినిపిస్తున్నాయి. రేషన్ డీలర్ల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్లు విడుదలవుతున్నప్పటికీ, అవి ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి తప్ప భర్తీ ప్రక్రియ మాత్రం ముందుకు కదలడం లేదు. దరఖాస్తులు, అభ్యంతరాల పరిశీలన దశ దాటకుండానే ఫైళ్లు కార్యాలయాల్లోనే మగ్గిపోతున్నాయని ఆశావాహులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో చివరిసారిగా దాదాపు 14 ఏళ్ల క్రితం మాత్రమే పూర్తిస్థాయిలో రేషన్ డీలర్ల నియామకాలు జరిగాయి. ఆ తర్వాత రిటైర్మెంట్లు, మరణాలు, షాపుల రద్దుల కారణంగా ఖాళీలు పెరిగినా భర్తీ మాత్రం జరగలేదు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సంబంధిత మంత్రి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ దస్త్రాలు మాత్రం ముందుకు కదలడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఫలితంగా ప్రజా పంపిణీ వ్యవస్థపై భారం పెరుగుతోందని జిల్లా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల నియామకాలకు మోక్షం లభిస్తుందా..? లేదా మరోసారి నోటిఫికేషన్ ప్రకటనతోనే వ్యవహారం ముగిసిపోతుందా అన్నది వేచి చూడాల్సిందే.

**ఇంచార్జి విధానంతో అవకతవకలకు ఆస్కారం..**

ఖాళీ డీలర్ షాపులను తాత్కాలికంగా ఇంచార్జి డీలర్లకు అప్పగించడంతో ఒకే వ్యక్తి వద్ద రెండు నుంచి మూడు షాపుల బాధ్యతలు ఉండటం సాధారణమైంది. దీని వల్ల సరుకుల పంపిణీలో జాప్యం, తూకాల్లో తేడాలు, కొన్నిచోట్ల సరుకుల మళ్లింపుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని గ్రామాల్లో నెల ప్రారంభంలో రావాల్సిన బియ్యం, చక్కెర, కిరోసిన్ వారాల తరబడి ఆలస్యంగా అందుతున్నాయన్న ఫిర్యాదులు అధికారుల వద్దకు చేరుతున్నా, శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు.

**నోటిఫికేషన్ జారీ పై నెలకొన్న నిశ్శబ్దం...**

రేషన్ డీలర్ల నియామకానికి సంబంధించి గత కొన్నేళ్లుగా నోటిఫికేషన్ ప్రకటనలు వెలువడుతున్నాయి. అయితే దరఖాస్తుల స్వీకరణ, అభ్యంతరాల పరిశీలన అనంతరం ఫైళ్లు అక్కడే ఆగిపోతున్నాయి. ఆశావాహులు దరఖాస్తుల కోసం రికార్డులు సిద్ధం చేయడం, అఫిడవిట్లు, ధృవపత్రాల కోసం వేల రూపాయలు ఖర్చు చేసినా, తుది నియామక ఉత్తర్వులు మాత్రం వెలుగుచూడకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**14 ఏళ్లుగా పూర్తి స్థాయి నియామకాలు లేవు...**

జిల్లాలో చివరిసారిగా దాదాపు 14 సంవత్సరాల క్రితం మాత్రమే పూర్తిస్థాయిలో రేషన్ డీలర్ల నియామకం జరిగింది. ఆ తర్వాత రిటైర్మెంట్లు, మరణాలు, రద్దుల కారణంగా ఖాళీలు పెరుగుతూనే ఉన్నాయి. జిల్లా అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం పనిచేస్తున్న డీలర్లలో కూడా పలువురు వయోభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, భవిష్యత్తులో ఖాళీలు మరింత పెరిగే అవకాశముందని చెబుతున్నారు. మే 11 ,2023 నాటికి భువనగిరి డివిజన్ పరిధిలో 60రేషన్ డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు గత మూడేళ్ల క్రితం నోటిఫికేషన్ జారీ చేశారు. అదే చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్లో మరో 30 రేషన్ డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు స్పష్టంగా నోటిఫికేషన్ జారీ చేసిన ముచ్చటగా మూడు ఏళ్లు గడిచిపోతున్న నేటికీ భర్తీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

**మంత్రి ఆదేశాలు కార్యాలయాల గడపలకే పరిమితం....**

ఖాళీ రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయాలని సంబంధిత శాఖ మంత్రి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ దస్త్రాలు జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యాలయాల మధ్య తిరుగుతూ ముందుకు కదలడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలు, రిజర్వేషన్ అంశాలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా నిర్ణయం ఆలస్యమవుతోందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పడ్డ లీలలను భర్తీ చేసే ప్రక్రియకు సంబంధిత అధికారులు శ్రీకారం చుడుతూ గత సంవత్సరం మే 20న నోటిఫికేషన్ జారీ చేశారు అయినా రేషన్ డీలర్ల ఖాళీల భర్తీ పూర్తి చేసుకోలేదు.

**ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రభావం.....**

రేషన్ షాపులు పేదల నిత్యావసరాలకు కీలకమైనవి కావడంతో, ఈ ఆలస్యం ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు సరుకుల కోసం పలుమార్లు షాపుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాళీగా ఉన్న 90 రేషన్ డీలర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఇంచార్జి విధానానికి ముగింపు పలకాలని ప్రజల నుండి రోజురోజుకు డిమాండ్లు పెరుగుతున్నాయి. నియామక ప్రక్రియను పారదర్శకంగా, కాలపరిమితితో పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాల్లో సరుకుల సరఫరాపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు, ఆశావాహులుకోరుతున్నారు. ఇప్పటికైనా ఈ నియామకాలకు మోక్షం లభిస్తుందా..? లేదా మరోసారి నోటిఫికేషన్ ప్రకటనతోనే ఈ వ్యవహారం ముగిసిపోతుందా అన్నది జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ .



**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. ఫిబ్రవరి 2** సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల పిఓ, ఏపీవో ల కు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ , బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సుల ను తెరవడం, తర్వా తఉదయం 7గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర



అంశాలపై కలెక్టర్ పి ఓ ఏ పి ఓ లకు వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లను గుంపులు గుంపులుగా అనుమతించకుండా క్యూ పద్ధతిలో వరుస క్రమంలో వచ్చే విధంగా పంపించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంకు ప్యాడ్ వంటివి అనుమతించవద్దని, మీడియా ప్రతినిధులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. మున్సిపల్ ఎన్నిక లజిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ , గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఈఓ బిక్షపతి ,ట్రెనింగ్ నోడల్ అధికారి,చేనేత ,జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారాక్, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పత్తి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**

రసాయనిక ఎరువుల అధిక వినియోగం వల్ల నిస్సారమవుతున్న నేలను పంట వ్యర్థాలతో మళ్ళీ సారవంతంగా మార్చవచ్చని పలువురు శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో వాణిజ్య పంట అయిన పత్తిని అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ప్రస్తుతం పంట కాలం పూర్తయ్యింది. ఈనేపథ్యంలో పంట అవశేషాలను వృథా చేయకుండా భూమిలో కలియ దున్నితే సేంద్రియ ఎరువు తయారై నేలలో పోషకాలు పెరుగుతాయని దీంతో భవిష్యత్ పంటకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.

### పత్తి కట్టె వినియోగంతో నేల సారవంతం..

పత్తి పంట పూర్తయిన తరువాత ఒక ఎకరా విస్తీర్ణంలో సుమారు రెండు టన్నుల వరకు పత్తి కట్టె మిగిలిపోతుంది. విలువైన పత్తి కట్టెను రైతులు వృథాగా కాల్చి వేస్తుంటారు. ఇలా చేయకుండా పత్తి ఏరిన తరువాత ట్రాక్టర్ తో నడిచే శ్రడ్డర్ యంత్రాన్ని ఉపయోగించి పత్తి కట్టెను ముక్కలుగా కత్తిరించి నేలలో కలియదున్నాలని సూచిస్తున్నారు. పత్తి కట్టె త్వరగా కుళ్లేందుకు ట్రైకోడెర్మావిరిడి లేదా సూక్ష్మజీవుల మిశ్రమాన్ని పశువుల పేడలో కలిపి నేలపై చల్లి.. కలియదున్ని, చదును చేసుకోవాలి. ఈ విధంగా చేయడం ద్వారా పత్తి కట్టె కుళ్లి సహజసిద్ధంగా సేంద్రియ ఎరువు తయారు అవుతుంది.

### నేలలో కలియదున్నడం వల్ల ఉపయోగాలు..

పత్తి కట్టెను నేలలో కలియదున్నడం ద్వారా నేల సారవంతానికి అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాష్ పాటు నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి పెరుగు తుంది. దీని వల్ల రాబోయే పంటలో రసాయనిక ఎరువుల మోతాదును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అదేవిధంగా నేలకు నీటిని నిల్వ చేసుకునే సామర్థం కూడా పెరుగుతుంది. దీంతో పంటలకు తగిన తేమ లభిస్తుంది.

## గ్రంథాలయం ఏర్పాటు చేసే అభ్యర్థికే ఓటు వేయాలి

– విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఈ నెలలో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ వార్డుల్లో ప్రచారానికి వెళ్లినప్పుడు మద్యం సీసాలు, డబ్బులు, బహుమతులతో ఓటర్లను ప్రలోభపెట్టకుండా, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రంథాలయాల ఏర్పాటు అంశాన్ని తప్పనిసరిగా తమ మేనిఫెస్టోలో చేర్చాలని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్టార్ట్ లైబ్రేరి - సేవ్ లైబ్రేరి ఉద్యమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ సంస్క ృతిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలకు జ్ఞానం అందించేలా కమ్యూనిటీ హాల్స్ లేదా పార్కుల్లో గ్రంథా లయాలు ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు ఓటర్లకు హామీ ఇవ్వాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రలోభాలకు దూరంగా ఉండి, జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అలాగే ఓటర్లు కూడా తాము చెల్లిస్తున్న ఆస్తి పన్నులో గ్రంథాలయ సెస్సు భాగంగా ఉంటుందని గుర్తుంచుకుని, తమ వద్దకు ఓటు అడగడానికి వచ్చే అభ్యర్థులను తమ వార్డుల్లో గ్రంథాలయ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చేయాలన్నారు. గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చే అభ్యర్థికే ఓటు వేయాలని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు, చైర్మన్లు, మేయర్లు తమ పరిధిలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే, స్టార్ట్ లైబ్రేరి - సేవ్ లైబ్రేరి ఉద్యమంలో భాగంగా విపంచి ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు 9010324446 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామమైన చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా లాంగ్ లీవ్ గుత్తా సర్ అంటూ నినాదాలు చేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాపాలనలో మరింతగా భాగస్వామ్యం అయ్యి ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని వారు ప్రార్థించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి రాష్ట్రానికి సేవ చేయాలని కోరారు. అనంతరం గ్రామస్తులకు, కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ శంకరయ్య, వెలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, రూపని యాదయ్య, కురపాటి లింగయ్య, జన్నపాల జానయ్య, అనంతుల శంకరయ్య, బోయ లక్ష్మయ్య, మర్రి సత్తయ్య, వస్కుల శంకర్, బోయ స్వామి, వస్కుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గద్దపాటి జయమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి నరసింహ సంతాపం

**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండలంలోని చెర్వు అన్నారం గ్రామానికి చెందిన గద్దపాటి జయమ్మ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా మృతురాలు జయమ్మ వైద్య ఖర్చుల కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించేందుకు మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ చొరవ చూపారు. నివాళులు అర్పించిన వారిలో చెర్వు అన్నారం గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు, కక్కిరేణి సైదులు, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, దేందే శ్రీను, అనంత రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి గుడిపాటి శివప్రసాద్ విరాళం

**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,**



మండలంలోని కలిమెర గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్ వారి తండ్రి గుడిపాటి పాండరి జ్ఞాపకార్థం రూ. 12వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిమెర సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య, మాజీ ఉప సర్పంచులు నాగోజు వెంకటాచారి, తండు గిరి బాబు గుంటకండ్ల నర్సిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కలిమెరకు చెందిన పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి రుద్రమ్మ దంపతులు, గుంటకండ్ల నర్సిరెడ్డి సరస్వతి దంపతులు రూ.10వేల విరాళాన్ని అందజేశారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,** మండల కేంద్రానికి చెందిన ఎరుకల సంతోష్ గౌడ్ కుటుంబానికి కట్టంగూర్ గీత కార్మిక సొసైటీ పరిధిలోని పడమటి గుంటికి చెందిన గీత కార్మికులు ఆర్థిక సాయం అందజేశారు. ఈమేరకు వారు సేకరించిన రూ. 19వేలను సంతోష్ గౌడ్ తల్లిదండ్రులైన ఎరుకల వెంకన్న గౌడ్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో మాదగోని దశరథ గౌడ్, అంతటి రమేష్ గౌడ్, అంతటి నగేష్ గౌడ్, పోలగోని రవికుమార్, పోగుల నగేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం

**మునగాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బరాకతి గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరని కళ్యాణాన్ని సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి తొలుత ఎదుర్కోలు కార్యక్రమం చేపట్టారు. వేద మంత్ర పండితో ఉచ్చరణ మధ్య కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఖమ్మం, నల్గొండ ,సూర్యాపేట , కృష్ణ పరిసర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి కాకుండా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం గ్రామానికి వచ్చిన ఆడపడుతుంటే ఒక్కసారిగా గ్రామం దేవాలయం కితకితలు ఆడిపోయింది. భక్తుల ఆహ్లాదానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ చల్లా గురవయ్య, గ్రామ పెద్దలు బాబు, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రావు ,తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**మునగాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి. బి.జీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి, 2005 ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలిని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ కోరారు. మండల పరిధిలో కొక్కిరేణి గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 సంవత్సరంలో పార్లమెంటులో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి 2006 ఫిబ్రవరి 2 నుంచి దేశం లో అమలు జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో బీజేపీ కేంద్రం ప్రభుత్వం వికాసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని అమల్లోకి తెచ్చింది. మహత్మ గాంధీ పేరు తొలగించి జీ రామ్ జీ పేరుని చేర్చడం కేవలం పేరు మార్పు మాత్రమే కాదు ఉపాధి హామీ చట్టంలోని ముఖ్యమైన విషయాల న్నిటిని మార్చి రద్దు చేసే యోచన అన్నారు. గ్రామీణ అభివృద్ధి ఉపాధి కల్పన ప్రధానంగా రాష్ట్రాల పరిధిలోని చట్టాల ద్వారా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తుంది. జీ రామ్ జీ చట్టం నోబుల్ గ్రహీత జోసెఫ్ ఇ స్టిగ్లిట్జ్ ప్రో దామ్ స్ పేకెట్టి తదితర అంతర్జాతీయ ఆర్థిక వేతలు డిసెంబర్ 19న మోడీకి లేఖ రాస్తూ ఉపాధి హామీ చట్టం రద్దు చారిత్రక తప్పిదామని రద్దును ఉపసంహరించుకోని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ రామ్ జీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఉపాది హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. విబిజీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి గతంలోని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలిని, కార్పొరేట్ల దోపిడీ ఆధిపత్యాలకు గేట్లు తెరిచే రైతు వ్యతిరేక విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు పారేల్లి నాగయ్య, సభ్యులు లక్ష్మీ నర్సయ్య, సైదా, బాలయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన పని దినాలు పూర్తి చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

గ్రామాలలో ఉపాధి కూలీలు వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకునే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని రామాపురం, నడిగూడెం సర్పంచ్ లు బూత్కూరి వెంకటరెడ్డి , దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగుడెం మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు కోరట్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లు తమ గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పని దినాలను పూర్తి చేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పని హక్కు కల్పించేందుకు యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్ లను ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవి నాయక్, ఇసి శ్రీనివాస్, టిఏ లు అంజిరెడ్డి, సతీష్, సురేష్, సిఓ లు విజయ్, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## చలో ఢిల్లీకి తరలాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

:సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సమస్యల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. 398 టీచర్ల ఇంక్రిమెంట్లను పదవి విరమణ సమయం వరకైనా మంజూరు చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వము స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయ సంఘాలు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాయి.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి.....



**. కోదాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

మార్చి నెలలో ఖమ్మంలో జరిగే విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం పక్కన ఖాళీ స్థలంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యేలా ఏర్పాటుచేసిన షటిల్, టెన్నికాయిట్ కోర్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షటిల్, టెన్నీకాయిట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ కోర్టును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,రఘు వరప్రసాద్, వీరబాబు, జానయ్య, భ్రమరాంబ, యజ్దాని, బిక్షం, భూపాలరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలేమియా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ ఫోరం అధ్యక్షుడిగా సైదులు

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



సోషల్ ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా మండలం లోని తెల్ల బల్లి హైస్కూల్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ వేముల సైదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా కొప్పుల కిరణ్, కోశాధికారిగా సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులుగా సైదులు , వీరారెడ్డి నాగమణి సోమయ్య కార్యదర్శిగా ఎండి హమీద్ ,సత్యనారాయణ, జ్యోతి లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సైదులును పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ పద్మ, అభినందించారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారము ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. పలు కాలేజీల నుంచి అబ్జర్వర్లు వచ్చి ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, కరివిరాల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ విజయ నాయక్ తెలిపారు. ప్రథమ బ్యాచ్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు.

## నేడు మునగాల లో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

**మునగాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

:మునగాల మండల కేంద్రం లో మంగళవారం వాసవి భవనం లో సూర్యాపేట ఆర్వి ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ భరత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలంలో కీళ్ల నొప్పులతో బాధపడే ప్రతి ఒక్కరు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎముకల కు సంబంధించిన దీర్ఘకాలిక స్వల్పకాలిక వ్యాధుల ను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నామన్నారు.




## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు...



**.... కోదాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ లోని కోర్ కంపెనీ సంగ్లారే ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగింది. సంగ్లారే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హ్యూమన్ రిసోర్స్ ప్రతినిధిలు నాని బాబు, సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కళాశాలకు చెందిన విద్యార్థి నులు 33 మంది, డిప్లొమా విద్యార్థి నులు 7 ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక అయిన వారికి విద్యార్థినులకు వార్షిక వేతనం 4,00,000 రూపాయలు ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు నాని బాబు, సౌమ్య తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో పుష్ప లత, అధ్యాపకులు అభినందించారు.

## గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం



**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

రత్నవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు, పల్లి సంజీవరెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు లో మంగళవారం అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ చైర్మన్ పెండెగంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రంజాన్ రమేష్, కుడుముల వెంకటరామి రెడ్డి, టి. నాగరాజు, డాక్టర్ చల్ల నాగేశ్వరావు, బీ ఆర్ సోమ శేఖర్ రెడ్డి, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండల సి ఐ టి యు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. మండల కేంద్రంలో సోమవారము జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడాను. సమ్మెను విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పదో సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో కార్మికుల సంక్షేమం కోసం ఒక రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వాలకు ఆదాయం తీసుకువచ్చే కార్మిక వర్గానికి బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈనెల 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జానీ మియా, తిరపయ్య, పేరయ్య, వెంకన్న, రవి పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 2:**



అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం తెల్లవారుజామున స్వామి వారి తిరు కళ్యాణం పూజారి శేషాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా తలంబ్రాలు, గజవాహన సేవ, గరుడసేవ తదితర పూజా కార్యక్రమం నిర్వహించారు.



కళ్యాణ మహోత్సవాన్ని మహిళలు అధిక సంఖ్యలో హాజరై తీలకించారు. మధ్యాహ్నాం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం గ్రామపురవీధుల్లో స్వామివారి శోభాయాత్రను డప్పు వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీడీవో సుజాత, పులిమామిడి సర్పంచ్ మాల అరుణ సత్యనారాయణ రెడ్డి, ఈవో నాగిరెడ్డి, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్లు, ధర్మకర్త మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ ను పరామర్శించిన పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

:నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తండ్రి మందడి సదాశివ రెడ్డి ఇటీవల మృతి చెందారు. గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి సోమవారం నల్లగొండలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, మేక రఘుపతి రెడ్డి, మక్కపల్లి గ్రామ సర్పంచ్ అందుగుల శ్రీనయ్య, అందుగుల స్వరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐతరాజు లక్ష్మమ్మకు నివాళులర్పించిన మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్ గౌడ్

**గుర్రంపోడు,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన ఐతరాజు మల్లేష్ తల్లి ఐతరాజు లక్ష్మమ్మ సోమవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ కొప్పోలు గ్రామానికి వెళ్లి ఐతరాజు లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్గూరి నాగేష్ గౌడ్, పాత్రికేయులు బోయపల్లి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగి ముత్తమ్మ సేవలు అభినందనీయం

**త్రిపురారం,ఫిబ్రవరి 2. ప్రభాతవార్త:.**



పారిశుద్ధ్య కార్మికురాలుగా గత నాలుగు దశాబ్దాలుగా సేవలందించి స్వచ్ఛ సమాజ నిర్మాణం కొరకు చేసిన ఎరిగి ముత్తమ్మ సేవలు అభినందనీయమని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పాశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ఆమె సోమవారం ఉద్యోగవిరమణ వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికురా లుగా పనిచేస్తూ తన కుటుంబ ఉన్నతికి పాటుపడిన ఆమె స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉంటూ ఆమె శేష జీవితాన్ని కుటుంబానికి, సమాజ సేవకు వినియోగించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ బై రం లక్షీ ్మ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కోడిరె క్క రాజేందర్ ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకమండలి, సిబ్బంది ఆమెను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిల, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్

## 17 మంది అభ్యర్థుల నామినేషన్ ఉపసంహార

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:**

హాలియా మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ చేసిన వారిలో 17 మంది అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ నుంచి ఆరు, బీఆర్ఎస్ నుంచి ఆరు, బిజెపి నుంచి ఒకరు, బీఎస్పీ నుంచి ఒకరు, స్వతంత్రులు మూడు చొప్పున మొత్తం 17 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు అధికారులు తెలిపారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎన్నికల నిర్వహణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలు విస్తృత ప్రచారం చేసి 48 వార్డుల అభ్యర్థుల గెలుపుకు నాయకులు కార్యకర్తలు కలిసి పని చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలి పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 4న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మిర్యాలగూడకు రానున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. కాగా బహిరంగసభ ఏర్పాట్లను నల్గొండ జిల్లా కలెక్టర్ బీ.చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్రపవార్ లు స్వయంగా పరిశీలించారు. బహిరంగ సభ వద్ద పోలీసు బందోబస్త్ హెలి పాడ్ బారీ కేడ్ల ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ మళ్ళింపు పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలను వారు ప్రత్యేకంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీ ఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐలు నాగభూషణరావు, జెట్టి. సోమనర్సయ్య పీఎన్ డి ప్రసాద్ తదితరులు ఉన్నారు.




## సీసీ కెమెరాలతో నేరాలు అదుపు

### సి ఐ. సతీష్ రెడ్డి

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 2**



మండలంలోని బంకాపురం గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. క్లిష్టమైన కేసులను కూడా చేదించవచ్చని ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని ఆయన తెలిపారు. పోలీస్ సూచనల మేరకు బంకాపురం గ్రామంలో125000/ లక్ష ఇరవై ఐదు వేల రూపాయలతో అన్ని వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసిన అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, కార్యదర్శి గుండం రాజు, వెంకటేశ్వరరావు, ఋషి రవి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పాంపాటి యాదగిరి, నరేష్, రామయ్య, శంకర్, ఉన్నం సైదయ్య, అప్పారావు, సత్యనారాయణ, బొంగురాల శ్రీను, రాంబాబు, కోటి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**గుర్రంపోడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

గుర్రంపూడ్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ హకీమ్ ఓ రైతు నుండి 20వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. హకీమ్ ను అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు కార్యాలయంలో సుమారు రెండు గంటలపాటు విచారించారు. ఉట్లపల్లి శివారులోని 225/6 సర్వే నెంబర్ లోని ఒక ఎకరం 15 గుంటల భూమిని ఆన్లైన్లో పొందుపరిచేందుకు రైతు గోరేమియా రెవెన్యూ అధికారులను సంప్రదించాడు. దీనికిగాను 20 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా నెల క్రితం నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం నాడు రేంజ్ ఆఫీసర్ జగదీష్ చందర్ తన సిబ్బందితో గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయ ఆవరణలో రైతు నుండి ఆర్ఐ హకీమ్ 20000 రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఏసీబీ నల్గొండ రేంజ్ ఆఫీసర్ జగదీష్ చందర్ సూచించారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2. ప్రభాతవార్త:.**

పశువులకు జీవాలకు సోకే వ్యాధులు నివారణకు ముందస్తుగా చేపట్టే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జక్కుల రమణమ్మ ఎల్లయ్య యాదవ్ అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ పశు సంవర్థతశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు చూడి గర్భకోశ వ్యాధులను గుర్తించి వైద్యం చేయడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులు అందజేసినట్లు తెలిపారు. 97 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి వివిధ రకాల గర్భకోశ వ్యాధులను గుర్తించి వైద్యం చేసి మందులను అందించడంతో పాటు 45 జూడలకు నట్టల నివారణ మందులు తాపించినట్లు తెలిపారు. యాజమాన్య పద్ధతులపై రైతులకు మెలుకోవ లు నేర్పించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగపాడు పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, సిబ్బంది శ్రీకాంత్,నాగేందర్, సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు సతీష్, ప్రవీణ్, ప్రభాకర్, సందీప్ తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత...

**చింతపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఉమాంతలపల్లి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ అన్నారు. సోమవారం గ్రామంలో ఆమె పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధిహామీ పని ప్రారంభోత్స వం, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు, గర్భిణీలకు అందుతున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్రవంతి రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ సమానమేనని, పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని ఉమ్మాంతలాపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అంచెలంచలుగా గ్రామ సమస్యలను పరిష్కరి స్తామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్న సర్పంచ్ ప్రయత్నాలు అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంతో గ్రామస్తుల్లో నూతన గ్రామ పాలనపై నమ్మకం మరింత బలపడిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని డి ఈసి (జిల్లా పరీక్షల కమిటీ)నెంబర్ ధనరాజ్ పరీక్ష కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఆయన కొండమల్లేపల్లి, దేవరకొండలో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ క్రాంతి, దుండిగళ్ళ అశోక్, సంఘపు వెంకట్‌రెడ్డి, చిన్న నాయక్, ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ పనులకు భూమి పూజ

**చండూరురూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల బంగారిగడ్డ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల నుండి మంజూరు అయిన రూ.10లక్షల వ్యయంతో నిర్మించే సమభావన సంఘాల సంఘబంధం భవనం నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీను సోమవారంభూమి పూజ కార్యక్రమం నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ. కార్యక్రమంలో ఎంపిడివో యాదగిరి, పిఆర్ఏఈ ఉదయసాయి రెడ్డి, తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు, పంచాయతీ కార్యదర్శి కోటి, ఏపీఎం యాదయ్య, ఉపసర్పంచ్ మైబెలి, సంగబంధం అధ్యక్షులు కొండ్రెడ్డి సుజాత, హామెది .వార్డు సభ్యులు లింగస్వామి, విజయ శీను, వెలుగు సీసీలు అంజయ్యనల్ల , సుంకరి చెన్నయ్య, సుంకరి నరసింహ, సత్యం, అమృత, అరుణ, మహిళా సంఘం సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత



**తుర్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ,సాయంత్రం రెండు పూటల స్నాక్స్ ను జిల్లా కోఆర్డినేటర్ కమ్యూనిటీ మొబిలైజేషన్ పెసరు లింగారెడ్డి అందజేశారు ా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు,

## జాతీయ ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచాలి



**చింతపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

జాతీయ ఉపాధిహామీ కూలీలకు వేతనం పెంచాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్నశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయఉపాధిహామీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద గతంలో గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కలమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు వీరమల్ల వెంకటయ్య, దాసరి మల్లయ్య, పంబాల చంద్రయ్య, వలమోని నర్సింహా, వీరమల్ల యాదయ్య, టి.ఏ ఫకీర, పీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడలు ..

**చింతపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2026లో భాగంగా దేవరకొండ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 4,5 తేదీలలో చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ క్రీడల కన్వీనర్, దేవరకొండ ఇంచార్జి ఎంపీడీవో పార్వతమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రీడలలో భాగంగా 4న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 5న అథ్లెటిక్స్ విభాగాల్లో నియోజకవర్గంలోని 8 మండలాల నుండి ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు. అర్హత పొందిన క్రీడాకారులు అందరూ సమయానికి హాజరై పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. అదేవిధంగా క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయాలని క్రీడల కన్వినర్, ఇంచార్జ్ ఎంపీడీవో పార్వతమ్మ కోరారు.

## ఉపాధ్యాయుల విధుల నిర్లక్ష్యంపై ఫిర్యాదు.

**చింతపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు విధులపట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వైఖరిపై సోమవారం తీదేడు మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు తెలంగాణ రాష్ట్ర కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారుల ఆదేశాలు లేకుండా 40 మంది విద్యార్థులతో 8మంది టీచర్లు విహార యాత్రకు వెళ్లగా పాఠశాల హెడ్మాస్టర్ గడ్డం సురేందర్ సహా ఏడుగురు టీచర్లపై ఇప్పటికే జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదుకు స్పందిస్తూ, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇది ప్రాథమికంగా విధుల నిర్లక్ష్యంగా నిర్ధారణ అయినట్లు స్పష్టంగా సూచిస్తోందన్నారు. షోకాజ్ నోటీసులు వచ్చిన అనంతరం హెడ్మాస్టర్ గడ్డం సురేందర్, ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి ఫిర్యాదుదారులపై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలుఉన్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉసిగొల్పడం, బూతులు తిట్టించడం, బెదిరింపులు చేయడం, గ్రామంలో అవమానపరచే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు ఫిర్యాదుదారుల భద్రతకే ముప్పు ఏర్పడుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే అధికారులు పాఠశాలలో కొనసాగడం వల్ల సాక్ష్యాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని, ఇది ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అంశమని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత హెడ్మాస్టర్, టీచర్లను తక్షణమే సస్పెండ్ చేసి, స్వతంత్రంగా, నిష్పక్షపాత విచారణ నిర్వహించాలని, అలాగే ఫిర్యాదుదారులపై జరుగుతున్న ప్రతీకార చర్యలను వెంటనే నిలిపివేయాలని కమీషనర్‌కు ఇచ్చిన పిర్యాదులో కోరారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మర్ల




## కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**చండూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 7వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోడి సుష్మ వెంకన్న సోమవారం వార్డులో ప్రచారాన్ని ప్రారంభించారు. ఉమామహేశ్వర, శివాలయం దేవాలయాలలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం7వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోడి సుష్మ వెంకన్న మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, వార్డు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తనను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, 1వవార్డు కాంగ్రెస్ అభ్యర్థి కల్లెట్ల మారయ్య, పున్న సైదులు, లతీఫ్ పాషా, కర్ణాటి శీను, రాజు, పార్టీ కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను



**చండూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూతరాజు దశరథ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం నిర్వహిస్తూ ,చెయ్యి గుర్తుపై ఓటు వేసి 8వ వార్డు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి భూతరాజు దశరథను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల లింగయ్య, సంగెపు సురేష్, ఏకాలపు ఆంజనేయులు, కారింగు యాదయ్య, బుచ్చాల లింగయ్య, గంటయాదయ్య, రవి, గణేష్, యాదయ్య, నరసింహ, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిక



**చండూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 5 వ వార్డు నుండి పలువురు కాంగ్రెస్‌పార్టీ నుండి బీ ఆర్ఎస్ పార్టీలో సోమవారం మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ వెంకట్ నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ ,చండూర్ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047 కార్యక్రమం విజయవంతం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02**

జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించి నయంగ్ లీడర్ డైలాగ్ - వికసిత్ భారత్ 2047 రెండు రోజుల జాతీయస్థాయి కార్యక్రమం జనవరి 30 నుండి 31 వరకు ఉస్మానియా యూనివర్సిటీ గవర్నమెంట్ సిటీ కాలేజ్ (అటానమస్)లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి 18 మంది విద్యార్థులు ఎంపికై పాల్గొన్నారు. రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు, దేశాభివృద్ధిలో యువత పాత్ర, సమాజ సేవలో విద్యార్థుల బాధ్యత, జాతీయ సేవా పథకం ద్వారా కలిగే లాభాలు, అవగాహన కార్యక్రమాల ప్రాధాన్యత వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు వ్యక్తపరిచారు. ప్రత్యేకంగా విద్యార్థులు గ్రామాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అంశాలపై తమ ఆలోచనలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, దేశంపై బాధ్యత మరింత



పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం విద్యార్థులు తిరిగి యూనివర్సిటీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్టర్ అల్వాల రవి మాట్లాడుతూ, "ఇలాంటి జాతీయస్థ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమాజ సేవలో ముందుకు వెళ్లి దేశానికి మంచి పేరు తీసుకురావాలి. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు అనేక లాభాలు ఉంటాయి" అని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.




# లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



పాఠశాల విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు, విజయశిఖరం పుస్తక రచయిత చిరబోయిన బాలాజీ అన్నారు. స్థానిక పిఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల అధ్యక్షతన కేరీర్ గైడెన్స్ మరియు కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డబ్బును సంపాదించ డానికి అనేక మార్గాలు ఉన్నాయని కానీ గౌరవం మాత్రం చదువు తోనే వస్తుందన్నారు. ధృడ సంకల్పంతో తరగని ఆత్మవిశ్వాసంతో కృషి చేసిన వారికి విజయం తథ్యమనినారు. ఓడిపోయిన వారికి సైతం గెలవడానికి అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల, ఉపాధ్యాయులు కోణం శ్రీనివాస్, జి.ఇందిర, ఎన్.సైదులు, సిహెచ్ ప్రసన్న, ఎన్.సరళ పాల్గొన్నారు.

# కన్నుల విందుగా గరుడసేవ

## గోవింద నామ స్మరణతో భక్తులు

## వైభవంగా కొనసాగుతున్న శ్రీవారి తిరునాళ్లు





**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02** అత్యంత అరుదుగా ఉండేటువంటి హరిహర క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచినటువంటి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపులాయిపల్లి గ్రామంలోని అత్యంత పురాతన మైనటు వంటి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శ్రీవారి తిరుణాలలో భాగంగా సోమవారం ఉదయం హోమములు బలిహరణం అనంతరం గరుడసేవ నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడై నటువంటి వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ సమేతంగా గరుడ వాహనంపై వేంచేసి ఆలయ పురవీధులలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేతుడైన శ్రీవారి జాల



వేణు గోపాలస్వామిని గరుడ వాహనం పై, వేద మంత్రాలతో, సన్నాయి వాయిద్యాలతో, సంగీతం నృత్యాల మధ్య శ్రీ స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఊరేగింపు ఆద్యంతం అత్యంత ఆహ్లాదకరంగా కొనసాగింది. కార్యక్రమాలలో దేవస్థాన వ్యవ స్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి, యజ్ఞచార్యులు ప్రతాపురం మత్స్యగిరి, సహా అర్చకులు వెంకటాచార్యులు, హేమంతాచార్యులు, సిబ్బంది కందాల మహేందర్ రెడ్డి హేమలత, వేణు, తిరుమల్ రెడ్డి నాగరాజు, ఉత్సవాలను తిలకించడానికి అశేషంగా వచ్చిన భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికై వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థి శ్రీవిద్య

**శాలిగౌరారం ప్రభాతవార్త ఫిబ్రవరి 2**



నల్లగొండ జిల్లాలో, సోమవారం(02022026) నాడు జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో, శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలకు చెందిన పి.శ్రీవిద్య జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి సోషల్ ట్యాలెంట్ టెస్ట్ కు ఎంపిక కావడం జరిగింది ,వీరిని వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు సోషల్ ఉపాధ్యాయులు శ్రీరాములు, కృష్ణయ్య, సృజన, అనురాధ మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థి కి అభినందనలు తెలియజేశారు

# యర్కల సంతోష్ గౌడ్ కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ విరాళం

కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,



యర్కల సంతోష్ గౌడ్ అకాల మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ మానవతా దృక్పథంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం బాల నరసింహ గౌడ్ మాట్లాడుతూ పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పనిచేస్తుందని, కష్టసమయంలో ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెవుగోని జనార్ధన్ గౌడ్, పోగుల నరసింహ గౌడ్, అంతటి నగేష్, శ్రీపాద రామకృష్ణ, యర్కల మల్లేష్ గౌడ్, చౌగోని సైదులుగౌడ్, గోగు సైదులు తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02** గ్రామాలలో ప్రజలకు సంవత్సరంలో కచ్చితంగా 100 రోజుల పని దొరికి వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడే ఉపాధి హామీ పథకం ను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచు కోవాలని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య అన్నారు. సోమవారం చెర్వుగట్టు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, కార్యదర్శి నన్నూరు రవీందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు రేగట్టే ప్రియాంక(నరేష్ రెడ్డి ), వంటేపాక శిరీష (శివ), కూకుట్ల శ్రీకాంత్ ,చీర సత్తమ్మ,కడగంచి మంజుల(శంకర్), యువజన నాయకులు మిట్ట వెంకట్ రెడ్డి,రాజు, వెంకట్, సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్గ ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల చైర్మన్ గుత్తా జన్మదిన వేడుకలు



**చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు ఉన్న కైలాస నేతలు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అద్విని జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న మల్లయ్య, పాటి మాధవరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ బూరుగు కృష్ణ, కోనేటి యాదగిరి, బెలిదే సత్యనారాయణ, గుత్తా యువసేన నాయకులు సందీప్, నిసార్, రవి, గౌస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ తన అభివృద్ధి సాధ్యమని ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం 6వ వార్డుకు చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రణేయ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మనోజ్, గణేష్, స్వామి, భాను, హరికృష్ణ, సత్తీ, శ్రీకాంత్, సాయి, వెంకన్న ఉన్నారు.

# సొమ్ము....దమ్ము ఉన్నవారికే బి ఫారాలు....

### మున్సిపల్ ఎన్నికల వేళ అన్ని పార్టీలదీ ఒక్కటే దారి......

### రిజర్వేషన్ ఏదైనాఆర్థిక స్థితిని పరిశీలిస్తున్న నేతలు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించి. సొమ్ము దమ్ము ప్రజాధరణ ఉన్న వారినే అభ్యర్థులుగా ఎంపిక చేసి బి ఫారాలు ఇవ్వడానికిప్రధాన రాజకీయ పార్టీలు మొగ్గుచూపుతున్నాయి.ఎన్నికలలో పోటీ చేయడానికి ఉత్సాహం చూపి నామినేషన్ వేసిన అభ్యర్థులు కూడా తాము చేసే ఖర్చుపై స్పష్టత ఇస్తున్నారు. కనీస ఖర్చు 10 లక్షలు.పోటీ చేయడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల తరపున ఎక్కువ మంది అభ్యర్థులు ఉత్సాహం చూపిస్తున్నారు.అయితే స్థానికంగా ఆయా వార్డుల్లో పట్టు ఉన్నవారినే బరిలోకి దింపి చైర్మన్ పీఠాన్ని తగ్గించుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భావిస్తున్నాయి. వార్డు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారం కోసం ఎంత మేరకు ఖర్చు చేస్తారని వివిధ పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఒక్కో వార్డు నుంచి పోటీ చేసే వారు కనీసం రూ.10 నుండి 20లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. జనరల్ స్థానాలలో నైతే ఈ ఖర్చు మరింత ఎక్కువ చేయాల్సి ఉంటుందని నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖర్చు తక్కువ చేయాల్సి ఉన్నా అనధికార ఖర్చుపైనే నాయకులు దృష్టి సారించారు. పార్టీ ఫండ్ తో సంబంధం లేకుండా అభ్యర్థులు ఎంత మేర ఖర్చు చేస్తారో స్పష్టం చేయాలని కూడా నాయకులు వెల్లడిస్తున్నారు. ఆర్థికంగా లేనివారిని అభ్యర్థులుగా రంగంలోకి దింపడానికి నాయకులు సాహసించడం లేదని వెల్లడవుతుంది. తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక పరిస్థితిని ప్రధానంగా ఎంచుకుని మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లోను ఇదే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో ఎన్నికల్లో పోటీ అంటే ఖర్చుతో కూడుకున్నదని వెల్లడి కావడం గమనార్హం. ఏదేమైనా ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏరులై పారే అవకాశం కనిపిస్తున్నా అడ్డుకునే పరిస్థితి కనిపించడం లేదని చెప్పవచ్చు. ఓటర్లు సైతం ఆయా పార్టీల అభ్యర్థుల నుండి భారీ స్థాయిలో ఆశిస్తున్నారు

# మున్సిపల్ పోరులో రెబల్స్ బెడద

### ఆశావాహులతో వార్డ్ లలో పెరిగిన పోటీ

### నామినేషన్ వేసి నఅభ్యర్థుకు బీఫామ్ టెన్షన్

### హస్తం పార్టీలో ఎక్కువైన గ్రూపుల గొడవ

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో పోటీ చేసేందుకు వేసిన నామినేషన్ల గడువు ముగియడం నామినేషన్ల పరిశీలన అనంతరం అన్ని నామినేషన్ సక్రమంగా ఉన్నాయని మున్సి పల్ ఎన్నికల అధికారులు పేర్కొన్న తర్వాత ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకపో వడంతో 28 వార్డుల్లో ప్రతిచోట అధికార కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ఎస్ పార్టీలో పోటీ చేసే విషయంలో అభ్యర్థులు ఎక్కువ మంది ముందుకు రావడం వల్ల ప్రతి వార్డులో ఇద్దరు ముగ్గురు పోటీ అభ్యర్థులు ఆయా పార్టీల నుంచి నామినేషన్ దాఖలు చేసి పోటీకి సై అంటున్నారు. ముఖ్యంగా అధికార పార్టీలో ఈ విషయంలో ఏ అభ్యర్థికి బి ఫాం ఇవ్వాలనే విషయం ఇప్పుడు ఆ పార్టీ నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది. పోటీ చేసేందుకు ప్రతి వార్డులో పాత, కొత్త కాంగ్రెస్ నేతలు సిద్ధమవడం వల్ల పోటీ పెరిగి ఎవరికి బీఫామ్ ఇవ్వాలనే విషయం పెద్ద గందరగోళానికి దారి తీస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుంచి చేరిన నాటి కౌన్సిలర్లు ఇతర నేతలు పోటీకి సిద్ధం కావడంతో మొదటినుంచి పార్టీ లో పనిచేసిన నాయకులకు టికెట్లు రాని పరిస్థితి పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీలో గుర్తింపు కంటే డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నారని అంటూ ఆ పార్టీ నేతలు బాహటం గా నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తు న్నారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ జెండా పట్టి ఉద్య మించిన నాయకులకు కార్యకర్తలకు మొండి చేయి చూపెడుతున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుం డా సిపిఐ సిపిఎం పార్టీలతో పొత్తు ఉండటం వల్ల మూడు వార్డులు వామపక్షాల కు కేటాయించడం పట్ల కూడా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఒంట రిగా పోటీ చేసి గెలిచే సత్తా ఉన్న మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకోవడం ఏంటని పలువురు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక వార్డులలో పోటీ విషయంలో అనేకమంది అన్ని వార్డులలో పోటీ చేయ డానికి సిద్ధంగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీలో పోటీ పంచా యతీ తారా స్థాయికి చేరింది. ఆ పార్టీ ముఖ్య నేతలు కొంతమంది పోటీ చేసే వ్యక్తులు రూ 10 లక్షలు డబ్బులు డిపాజిట్ చేయాలనే షరతు పెట్టడం పట్ల ఆ పార్టీ నేతలు గుర్రు మంటు న్నారు. పార్టీలో పని చేసిన తమకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రకటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమకు న్యాయం చేయాలని వారు వేడు కుంటున్నారు. మున్సిపా లిటీలో సీటు దక్కని కొంతమందికి కో ఆప్షన్ సభ్యులుగా, ఇతర నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొంటున్న హామీ అమలు అనేది కనపడ టం లేదని వారు అంటున్నారు. గతంలో మున్సి పాలిటీకి పోటీ చేసేందుకు చాలా ముందుకు వచ్చి సీట్లు త్యాగం చేసిన వారి కిచ్చిన హామీలు అప్పుడు నెరవేర్చలేదని వారు వాపోతు న్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడ డానికి అవసరమైన బీఫామ్ విషయంలో కొంతమందికి స్పష్ట మైన హామీతో మిగిలిన కొంతమంది బీఫామ్ పొందడం కోసం ఇంచార్జి నేతలతో తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈనెల 3 వరకు కాంగ్రెస్ పార్టీ పోటీ దారులు బీ ఫామ్ సమర్పించక పోతే ఆ అభ్యర్థులు ఇండిపెం డెంట్ లుగా మారే అవకాశం ఉందని పార్టీ టికెట్ ఆశిస్తున్న నాయకులు బాధపడుతు న్నారు. మున్సిపాలిటీలో ఇప్పటికే వివిధ పార్టీల నుంచి మొత్తంగా 28 వార్డులకు గాను 293 మంది అభ్యర్థులు నామినేషన్ వేసి ఉండగా ఫిబ్రవరి 3 సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. ఈ క్రమంలో కొంతమంది నేతలు హస్తం పార్టీ నుంచి బీఫామ్ కోసం తీవ్రంగా కృషి చేస్తూ, పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇతర నేతలను బుజ్జగి స్తున్నట్లు తెలుస్తుంది ఫిబ్రవరి 3 న నామినేషన్ ల ఉప సంహరణ...... కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి నామినేషన్లు వేసిన ప్రతి అభ్యర్థి కన్ను ఇప్పుడు బీఫామ్ మీదనే ఉంది. నిబంధనల ప్రకా రం ఫిబ్రవరి 3 లోపు సంబంధిత పార్టీల బీ ఫామ్‌లను ఎన్నికల అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్ణీత సమయానికి బీఫామ్ అందకపోతే, అలాంటి వారు స్వతంత్ర అభ్యర్థులుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.ఆఖరి నిమిషంలో అదృష్టం ఎవరిదో... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారో అసమ్మతి సెగను ఎలా చల్లారు తుందో అనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. ఆఖరి నిమిషం వరకు వేచి చూసే ధోరణిలో పోటీలో ఉన్న నేతలు, తమకు బీఫామ్ దక్కకపోతే ప్రత్యామ్నాయ దారులు చూసుకునే యోచనలో పలువురు వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పోటీ అభ్యర్థులు ఉన్నారు. ఏది ఏమైనా మంగళవారం చివరి రోజు కావడంతో ఈ లోపుగా పోటీ చేసే అభ్యర్థులను పూర్తిగా ప్రకటించి అసమ్మతి లేకుండా హుజూర్ నగర్ మున్సిపాలిటీ ని హస్తగతం చేసుకునేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక నేతలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు తెలిసింది.

## ఆచార సాంప్రదాయాలను పాటించాలి

### ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమీల శ్రీపతి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త** మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతరే కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల ప్రారంభకార్యక్రమాలలో పాల్గొన్న ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమీలాశ్రీపతిరెడ్డి మాట్లాడుతూ మన తాతలు, ముత్తాతలు నుంచి వస్తున్న పూర్వపు ఆచార సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. బాలికలు మహిళలు ప్రతిఒక్కరు పవిత్రమైన ముగ్గులను వేయటం నేర్చుకోవాలని మహిళలంతా చిన్నారులైన బాలికలకు మంచిమంచి ముగ్గులను వేయటం నేర్పించాలని కోరారు. ప్రతిఒక్కరు ఆహార ఆరోగ్య నియమాలను సక్రమంగా పాటించి ఆరోగ్యములను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి. రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసా చార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, కేశవాచార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మివెంకటాచారి, దేశబోయిన లక్ష్మీనారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## కందిబండలో శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణమహోత్సవం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**

మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా ఆదివారం అర్థరాత్రి 12 గంటల సమయములో వేదమంత్రోచ్చరణతో మేళతాళములతో భజనకోలాటములతో స్వామివారి అమ్మవారి కళ్యాణమహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎద్దుల పందెములు, బండిలాగే ఎద్దుల పందెములు, ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవా చార్యులు, గోపాలా చార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహా చార్యులు,కేశవాచార్యులు,ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మివెంకటాచారి, దేశబోయిన లక్ష్మినారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి వారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగము మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, అన్నాభిషేకములు, బిల్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, మహాలింగార్చన, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగులు

### జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రజల జీవితాల లో వెలుగులు నింపుతున్నాయని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు, సోమవారంనేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రబారి పోతుగంటి భరత్ ప్రసాద్ అధ్యక్షతన బీజేపీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు బిఫామ్‌లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం బీజేపీ స్పష్టమైన దృష్టితో ముందుకు వెళ్తోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధం వంటి ప్రాథమిక సదుపాయాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బీజేపీ అభ్యర్థులు ప్రజలతో కలిసి పనిచేస్తారని స్పష్టం చేశారు, కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి లబ్ధిదారుడికి నెలకు 5 కిలోల రేషన్ బియ్యం అందుతున్నాయని, ఈ పథకం పేద ప్రజలకు పెద్ద భరోసాగా మారిందని తెలిపారు, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన పాలన అందించడమేబిజెపి లక్ష్యమని అన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, జిల్లా కోశాధికారి తాళ్ళ నరేందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోంచర్ల పోరులో...ఢీ అంటే

**హుజూర్నగర్ (గరిడేపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

:పోంచర్ల (హుజూర్నగర్) మున్సిపల్ ఎన్నికల పోరులో అధికార కాంగ్రెస్ పార్టీతో ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. సాధారణంగా రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ఎన్నికల ఫలితాలు ఉండే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితులలో జరుగుతున్న ఎన్నికలలో హుజూర్నగర్ మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు బి.ఆర్.ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీతో తలపడుతున్న నేపథ్యంలో తమకున్న అస్త్ర శస్త్రాలన్నిటిని ఉపయోగించి ఎన్నికల్లో విజయం సాధించినందుకు నాయకత్వం కృషి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2018లో హుజూర్నగర్ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. 2018 నుంచి 2020 వరకు మున్సిపల్ చైర్మన్ గా దొంతగాని శ్రీనివాస్ పని చేయగా, 2020 నుంచి 2025 సంవత్సరం వరకు గెల్లి అర్చన రవి మున్సిపల్ చైర్మన్ గా పనిచేశారు. ఈ రెండు విడతలు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇప్పుడు కథ మారింది ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. ఈ సమయంలో హుజూర్నగర్ మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తారా.....? లేకుంటే భిన్నమైన ఫలితాన్ని ఇచ్చేందుకు బి.ఆర్.ఎస్ కు మద్దతుగా నిలుస్తారా....? అనేది ఈ ఎన్నికల ఫలితాలు తేల్చనున్నాయి. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. గత ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 20 మంది కౌన్సిలర్ లను బిఆర్ ఎస్ పార్టీ గెలుచుకోగా, కాంగ్రెస్ పార్టీ 7 కౌన్సిలర్లను, సిపిఎం ఒక కౌన్సిలర్ ను గెల్చుకుంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికల్లో అదే ఆనవాయతి కొనసాగితే అధికార కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు లభించే అవకాశం ఉంటుంది. భిన్నమైన ఫలితాన్ని ప్రజలు కోరుకుంటే బి.ఆర్.ఎస్ పార్టీకి అవకాశం దక్కుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటం, మంత్రిగా రాష్ట్రంలో నెంబర్ టు పొజిషన్లో ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నియోజకవర్గ నుంచి ప్రాతినిధ్యం వహించటం, ఓటు బ్యాంకు కూడా కలిగి ఉండటం కాంగ్రెస్ పార్టీకి అనుకూల అంశాలుగా నిలుస్తున్నాయి. ఉపసంహరణ అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువగా బరిలో నిలబడితే ఓట్లు చీలే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ పరిస్థితి బి ఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది. బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రధానంగా స్థానికంగా ఉండే వ్యక్తి నాయకత్వం వహించకపోవడం, ఆ పార్టీ అధికారంలో లేకపోవడం మైనస్ పాయింట్ కాగా మెరుగైన ఓటు బ్యాంకు కలిగి ఉండటం కలిసి వచ్చే అంశం. ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ పదవి బిసి జనరల్ గా రిజర్వేషన్ రావడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకు బి.ఆర్.ఎస్ పార్టీ సిద్ధమైంది. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కబ్జా చేసేందుకు కన్నేసిన ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ నేతలు పక్క వ్యూహాలు పన్నుతున్నారు. పార్టీకి క్యాడర్ ఉండటం, ఓటు బ్యాంకు కలిగి ఉండటం దీంతోపాటు ఎన్నికల పోరులో కలిసివచ్చే అంశాలతో ముందుకెళ్తున్నారు. అధికార పార్టీ బలహీనతల తో పాటు ఏ చిన్న అవకాశం దొరికిన ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చేందుకు హుజూర్నగర్ మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు బి.ఆర్.ఎస్ పార్టీ తమ క్యాడర్ తో కసరత్తు చేస్తుంది. హుజూర్నగర్ పట్టణంలో సుమారు 36 వేల జనాభా కలిగి ఉండగా 29,996 ఓట్లు ఉన్నాయి. ఈనెల 11న ఎన్నికలు జరగనుండగా 13వ తేదీన ఫలితాలు వెల్లడించనున్నారు. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం పూర్తికాగా, ఉపసంహరణ మంగళవారంతో పూర్తవుతుంది. ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల వివరాలపై క్లారిటీ రానుంది. బుధవారం నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు నిర్వహించే ఎన్నికల ప్రచారాల పర్వం ఊపందుకొనుంది. మరో 10 రోజుల్లో హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీల బలాబలాలను ప్రజలు తేల్చనున్నారు.

అధికార పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైన బి.ఆర్.ఎస్ కలిసి వచ్చే అంశాలతో ఎన్నికల పోరుకు సిద్ధమంటున్న బి ఆర్ ఎస్ అధికార పార్టీనీ దెబ్బతీసేందుకు క్యాడర్ తో కసరత్తు

**పోంచర్ల (హుజూర్నగర్) మున్సిపల్ ఎన్నికల పోరులో అధికార కాంగ్రెస్ పార్టీతో ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది.**

# బి-ఫామ్ ఎవరి చేతికి

**నాయకుల వద్ద ఆశావాహులు క్యూలు ఉపసంహరణలే లక్ష్యంగా చర్చలు రెబల్స్ ను బుజ్జగించే పనిలో కీలక నేతలు అభివృద్ధి మంత్రంలో అధికార పార్టీ**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం తీవ్ర ఉత్కంఠకు చేరింది. నేటితో నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ముగియనుండటంతో, పార్టీల్లో చివరి నిమిషం వరకూ లెక్కల రాజకీయాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా బి-ఫామ్ల కేటాయింపు, రెబల్ అభ్యర్థుల ఉపసంహరణ, పొత్తుల స్పష్టత అంశాలు ఎన్నికల దిశను నిర్దేశించనున్న కీలకాంశాలుగా మారాయి.

**ఆశావాహుల తాకిడి,**

నేతలపై ఒత్తిడి..జిల్లాలోని భువనగిరి, పోచంపల్లి, ఆలేరు, చౌటుప్పల్, మోత్కూర్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల్లో ఒక్కో వార్డుకు రెండు నుంచి నాలుగు వరకు నామినేషన్లు దాఖలవడంతో టికెట్ల ఎంపిక పార్టీలకు గట్టి సవాలుగా మారింది.జిల్లా నేతలతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులను ఆశావాహులు నేరుగా సంప్రదించడంతో ఫోన్ కాల్స్, భేటీలు, లాబీయింగ్ రాజకీయాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. కొందరు ఆశావాహులు చివరి నిమిషంలోనైనా బి-ఫామ్ వస్తుందన్న ఆశతో నామినేషన్లను ఉపసంహరించకుండా వేచి చూస్తున్నారు.

**ఉపసంహరణలే లక్ష ్యంగా రహస్య మంతనాలు.**

.పార్టీల ప్రధాన లక్ష ్యం ప్రస్తుతం ఉపసంహరణలే. రెబల్స్ గా బరిలో నిలిస్తే పార్టీ ఓటు చీలిపోతుందన్న భయంతో కీలక నేతలు రంగంలోకి దిగారు.బి-ఫామ్ దక్కని వారికిపార్టీ కమిటీల్లో పదవులు,నామినేటెడ్ పోస్టులు,భవిష్యత్ ఎన్నికల్లో అవకాశంవంటి హామీలతో పాటు, కొన్నిచోట్ల పార్టీ క్రమశిక్షణ పేరుతో హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నట్లు సమాచారం.

**అధికార కాంగ్రెస్లో అంతర్గత అసంతృప్తి.**

..అధికార కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ధీమాతో ఉన్నప్పటికీ, అభ్యర్థుల ఎంపికలో ఏర్పడిన అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది.స్థానిక నాయకత్వ సిఫార్సులు, సామాజిక సమీకరణలు, గత ఎన్నికల ఫలితాలను పరిగణనలోకి తీసుకుని బి-ఫామ్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని మున్సిపాలిటీల్లో బయటి జోక్యం" జరిగిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అసంతృప్తి ఎంతవరకు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ ప్రధాన అజెండా.**

..ప్రతిపక్ష బిఆర్ఎస్ అధికార పార్టీ ప్రభుత్వ వైఫల్యాలపై దాడిని మరింత తీవ్రం చేసింది.ఎన్నికల హామీల అమలులో జాప్యం,మున్సిపల్ సేవల్లో లోపాలు ,పట్టణాల్లో పన్నుల భారం,అభివృద్ధి పనుల్లో ఆలస్యంవంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది. అయితే కొన్ని చోట్ల టికెట్ దక్కని నేతల అసంతృప్తి పార్టీకి తలనొప్పిగా మారినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**కేంద్ర పథకాలతో బిజెపి వ్యూహం.**

..బిజెపి జిల్లాలో తన రాజకీయ ఉనికిని విస్తరించుకునే ప్రయత్నాల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ స్థాయి ప్రాజెక్టుల్ని ప్రచారంలోకి తీసుకొస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే వ్యూహాన్ని అమలు చేస్తోంది. కొన్నిచోట్ల ఇతర పార్టీల అసంతృప్త నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా సమాచారం.

**పొత్తులపై తొలగని ఉత్కంఠత...**

జిల్లాలో కొన్ని మున్సిపాలిటీల్లో పొత్తుల వ్యవహారం చివరి నిమిషం వరకూ స్పష్టతకు రాలేదు. ఎవరు ఎవరికి మద్దతిస్తారన్నది ఉపసంహరణల అనంతరమే తేలనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చివరి నిమిషంలో జరిగే ఉపసంహరణలతో సమీకరణలు పూర్తిగా మారే అవకాశముంది.నేటి ఉపసంహరణల అనంతరంఅధికారిక అభ్యర్థుల ఖరారు,రెబల్స్ సంఖ్య,ద్విముఖ,త్రిముఖ పోటీ జరిగే వార్డులుపార్టీ బలాబలాలుస్పష్టమవుతాయని జిల్లా రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మొత్తంగా, యాదాద్రి భువనగిరి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు స్థానిక రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయ దిశను ప్రభావితం చేసే కీలక రాజకీయ పరీక్షగా మారుతున్నాయి.

# బస్టాప్ ల వద్ద బస్సులు ఆపాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

మండలంలోని గూడూరు బస్టాప్ వద్ద బస్సులను ఆపడం లేదని, బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ బింగి అలివేలు మంగా శ్రీనివాస్ పాలకవర్గం, నాయకులతో కలిసి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించి బస్టాప్ ల వద్ద అన్ని బస్సులను ఆపాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లా రీజినల్ మేనేజర్ జనగాం ఉప్పల్ మేనేజర్లతో ఫోన్ లో మాట్లాడారు. బీబీనగర్, గూడూరు, పగిడిపల్లి, కొండమడుగు, ఎయిమ్స్ ఆస్పత్రి వద్ద అన్ని రకాల బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను బస్ స్టాప్ ల వద్ద నిలుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, తలుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్, మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహారెడ్డి, అంకర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ...మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. చైర్మన్ గడ్డం కౌసల్య బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బోయపల్లి నరసింహారెడ్డి, అంకర్ల అశోక్, జాన సత్యనారాయణ ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు.



## ఓటర్లే మా బలం  వార్డు అభివృద్దే మా ధ్యేయం

**మిర్యాలగూడ ఫిబ్రవరి 2 ప్రభాత వార్త:**

పట్టణంలోని 22వ వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, ప్రజలందరి సహకారంతో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డ్ బారాస మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని హనుమాన్ పేట, సాయిబాబా గుడి ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సహకారంతో ప్రజాసేవస్ఫూర్తిగా ప్రజా సమస్యలపై అందరిని కలుపుకొని వారి భాగస్వామ్యంతో వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వార్డులో అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి



చేస్తానన్నారు. ఓటర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో విఫలమైన బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఓటర్లే తమ బలమని వార్డు అభివృద్ధి తన ధ్యేయమని ఓటర్లందరూ అభిమానించి ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బారాస పట్టణ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, వేదవతి, కూరపాటి సాంబశివరావు, గొబ్బూరి పద్మ, మధు,సంపత మ్మ,వంశీ, పోల నాగార్జున, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ హయాంలోనే వార్డుల అభివృద్ధి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

బీ ఆర్ ఎస్ హయాంలోనే మిర్యాలగూడ పట్టణంలో వార్డుల అభివృద్ధి జరిగింది అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సోమవారం సీతారాంపురం 42వ వార్డు మాజీ కౌన్సిలర్ ఛీదెళ్ళ సత్యవేణి వెంకటేశ్వర్లు(ఆయిల్ శ్రీను) దంపతులు బీ ఆర్ ఎస్ లో చేరగా భాస్కర్ రావు వారికి పార్టీ జెండాలు కప్పి స్వాగతం పలికారు. ప్రజాసేవకు నిబద్ధత కలిగిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని, ఆ దిశగా పని చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, కట్టా మల్లేష్ గౌడ్, రెడ్డి కాలనీ కౌన్సిలర్ అభ్యర్థి గుడుగుంట్ల శరణ్య, శివ,గణేష్, అనంత్ రెడ్డి, వేణు, అర్జున్ రెడ్డి, నాగరాజు, గిరిబాబు, రామావతారం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని కొనసాగిస్తా ఆశీర్వదించండి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2. ప్రభాతవార్త:**

వార్డు ప్రజలే తనకు దేవుళ్ళని, వారి సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ వార్డులో అభివృద్ధిని కొనసాగిస్తానని 40 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొదిల వెంకన్న యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తన వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ వార్డుకు తన తల్లి కౌన్సిలర్ గా పని చేశారని, రాజకీయ నేపథ్యంలో కుటుంబం నుండి వచ్చిన తనకు ప్రజా సమస్యలు కొత్తవి కావని ప్రణాళిక బద్ధంగా పనిచేసి వార్డులో మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత ఐదేళ్ల కాలంలో వార్డు అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులే కాకుండా తన సొంత ఖర్చులతో అన్ని వీధుల్లో సీసీ రోడ్ల ను వేశానన్నారు. తండ్రి బాటలో తనయుడు... ఉన్నత విద్యావం తు డైనప్పటికీ రాజకీయ నేపథ్యంలో కుటుంబం నుండి వచ్చిన తాను తన తండ్రి చేసే సామాజిక సేవా కార్యక్రమాలు అభివృద్ధి పనులను స్ఫూర్తిగా



తీసుకొని వార్డు ప్రజల సంక్షేమను అభివృద్ధి కొరకు కృషి చేస్తానని 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొదిల నిక్షి త్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుసుకొని ఓట్లని అభ్యర్థించారు. యువత కొరకు వార్డులో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వారికి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి రాము, తుమ్మల రాజశేఖర్, పోగుల యాదయ్య, కట్ట శ్రీనివాస్ రెడ్డి, చలమల ఇంద్రారెడ్డి, నెన్నబోయిన శ్రీకాంత్, జానీ పాషా తదితరులున్నారు.




## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 02ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఏర్పాటుకు భూమి పూజ చేసిన సర్పంచ్ అండెం రేణుక యాదయ్య. ఈ సర్పంచ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి దేశ ప్రజలందరికి ఓటు హక్కును కల్పించిన మహాను బావుడు బి ఆర్ అంబేద్కర్ యొక్క విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయాలనీ, భావితరాలకు ఆయన కృషి తెలియాలని ఆగమోత్కూర్ గ్రామ సెంటర్ లో, అయన విగ్రహం ఏర్పాటు కు, గ్రామ పెద్దల సహకారంతో, సర్పంచ్ ఆధ్వర్యంలో వారి పుట్టినరోజు ను పురస్క రించుకొని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమం. స్థానిక ఎం పి డి ఓ వంశీదర్,ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి నాగేందర్ రెడ్డి.గ్రామ పెద్దలు యువత తదితరులున్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం ప్రిన్సిపాల్ రంజిత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని తుంగపహాడ్ మోడల్ స్కూల్లో 6వ తరగతిలో (100 సీట్లు) 7 నుండి 10 వరకు తరగతుల వారీగా ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎల్.రంజిత సోమవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు నిర్దరిత రుసుము చెల్లించి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

## భక్తులపై ఎల్లవేళలా గంగమ్మ ఆశీస్సులు

**వేములపల్లి,ఫిబ్రవరి 02ప్రభాతవార్త**



యాదవుల ఆరాధ్య దైవం, శక్తి స్వరూపిణి అయిన గంగమ్మ తల్లి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్ల వేళలా ఉండాలని, ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరిగే వేడుకలలో భక్తులందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ కోరారు.వారి వెంబిఆర్ఎస్ నాయకులు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,సర్పంచ్ పుట్టల సందీప్, యాదవ సంఘం నాయకులు చెగొండి మురళి యాదవ్, తదితరులున్నారు.

## మొద్దులు మీద పడి వ్యక్తి మృతి

**గుర్రంపోడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో సోమవారం ట్రాక్టర్‌పై మొద్దులు ఎత్తుతుండగా జరిగిన ప్రమాదంలో వడ్రంగి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపి వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చినబ్రహ్మయ్య(60) చెట్టు మొద్దులను ట్రాక్టర్‌లోకి ఎత్తుతుండగా జారి మీద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు.హుటావుటిన నల్లగొండ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామంలో వడ్రంగిగా పనిచేస్తున్న మృతునికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## గులాబీ జెండా ఎగరవేస్తాం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీ ఆర్ఎస్ అభ్యర్థి గడ్డం దీపికవిజయ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని 1వ వార్డు రామచంద్ర గూడెం, సరస్వతి నగర్, చైతన్యనగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు. వార్డు ఇంచార్జ్ పూనాటి లక్ష్మీ ్మనారాయణ సహకారంతో ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో క్రాంతి,గిరిబాబు, నగేష్, శేఖర్, దాసరాజు నాగయ్య, దాసరాజు రవి,కృష్ణ ఆదికేశవ, దాసరాజు శ్యామ్,ప్రసాద్,ఎన్. శివ, జి.శివ,రవి, వరకంటి చందు,బిందు, దుర్గ తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవ స్ఫూర్తితో పని చేస్తాను.

**బారాస కౌన్సిలర్ అభ్యర్థి గుడుగుంట్ల శిరీష గణేష్.**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2. ప్రభాత వార్త:.**



తన భర్త చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాల స్ఫూర్తితో తాను నిస్వార్థంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని 20వ వార్డు బారాస అభ్యర్థి గుడుగుంట్ల శిరీషగణేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె తమ వార్డు రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి తన భర్త చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాలు తనకు ప్రజా సేవ చేయాలని స్ఫూర్తినిచ్చాయ న్నారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, వార్డు ప్రజలకు తాను అన్ని విధాల అండగా ఉంటూ వార్డుల్లో మిగిలిన అసంపూర్తి పనులను పూర్తి చేయడంతో పాటు వార్డు మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తానన్నారు. తనను మీ కుటుంబ సభ్యురాలుగా భావించి అభిమానించి ఆదరించి ఆశీర్వదిస్తే ప్రభుత్వ నిధులతోనే కాకుండా తన సొంత నిధులతో వార్డుని అభివృద్ధి చేసి పట్టణంలోనే మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల వేణుగోపాలరావు, వేణు, కందగట్ల అశోక్, అనంతరెడ్డి, శ్రీను యాదగిరి, శ్రీధర్, పబ్బతి లక్ష్మణ్, రేపాల సంజయ్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులున్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

## సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

**గరిడేపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చవద్దంటూ మండల కేంద్రమైన గరిడేపల్లి లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్తగా జి రామ్ జి అని కేంద్ర ప్రభుత్వం పేరు పెట్టడం సిగ్గుచేటని తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టి గౌరవించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత ప్రభుత్వాలు పెట్టిన పేర్లను తొలగించి బిజెపి ప్రభుత్వం తనకి ఇష్టమైన పేర్లను పెట్టి ఆనందపడుతుందని ఆరోపించారు. పథకాలకు పేర్లను తొలగించినంతమాత్రాన వారి స్థాయి పడిపోదని, ప్రజల మనసులో వారు చిరస్థాయిగా నిలిచి ఉన్న విషయాన్ని బిజెపి ప్రభుత్వం గ్రహించాలని కోరారు. పార్లమెంటులో గతంలో వామపక్ష పార్టీల ఎంపీలు అప్పటి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిన విషయాన్ని



ఆయన గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ఎత్తివేసిన, మీరు మార్చిన ప్రజలు తగిన సమయంలో కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిరుపురం సుధాకర్ రెడ్డి, ఎడ్ల అంజన్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంద గోవిందు, చెవ్వ వెంకన్న, షేక్ నబీ సాహెబ్, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుష్టు వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్నా నాగిని అన్నారు సోమవారం నేరేడుచర్ల లో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి పైన అవగాహన కల్పించి పలు సూచనలు ఇచ్చారు,వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో.. స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్ల చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలు కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. అనంతరంవిద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, 10 సంవత్సరాల నుండి 15 సం.లు వయస్సు నిండిన విద్యార్థిని, విద్యార్థులకు ధనుర్వాతం, డిఫ్తీరియా వ్యాధులు రాకుండా టి డి.వ్యాక్సిన్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పొట్లూరి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుబట్టుమధు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్ ఆరోగ్య సిబ్బంది జిఎం నర్సయ్య,జిసునీత,బి నాగమణి, ఏంనాగేంద్ర,పిభూలక్ష్మి ఉపాధ్యాయులు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 2 ,ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి పార్టీ సత్తా చాటాలని హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 16 వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు .పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో నక్క బాలు గౌడ్ ,అప్పనబోయన సతీష్ గౌడ్ ,అప్పన బోయిన కోటయ్య గౌడ్ ,మామిడి



వేణు, లింగం రాంబాబు ,రామిశెట్టి శ్రీను, పోటు సతీష్ ,కుమ్మరికుంట్ల కార్తీక్ ,గోధుమల లక్ష్మణ్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల నాగేశ్వరరావు , కొప్పుల సైదిరెడ్డి ,డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, బెల్లంకొండ అమర్ గౌడ్, చిట్టిపోతుల రమేష్ ,పారేపల్లి నరసింహారావు ,రామిశెట్టి రాము, తూముల శ్రీను ,ఆకుల రాము, షేక్ బాజీవుల్ల ,రామిశెట్టి ఉపేందర్, రామిశెట్టి మురళి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం చేయూత

గరిడేపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు మిట్టపల్లి రాంబాబు అకాల మరణం చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాంబాబు ఆకస్మికంగా చనిపోవడంతో అతని కుటుంబానికి చేయూత నందించాలని కొనుగోడు గ్రామ ఆర్యవైశ్య సంఘం ముందు కొచ్చింది. పొనుగోడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులందరూ కలిసి బాధిత కుటుంబానికి ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. నిరుపేద కుటుంబానికి స్థానికంగా ఉన్న ఆర్యవైశ్యులు ఆర్థిక సహాయాన్ని అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో పొనుగోడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# 13 నామినేషన్ల ఉపసంహరణ

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** హుజూర్నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేసిన వారిలో 13 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహ రించుకున్నారని మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. మొత్తం 28 వార్డులకు 293 నామినేషన్లు రాగా ఇప్పటివరకు మొత్తం 15మంది నామినేషన్లు ఉప సంహరించు కున్నారని తెలిపారు.మంగళవారం నామినేషన్లో ఉప సంహరణకు చివరి రోజని ఐదు గంటల లోపు నామినేషన్లు ఉపసంహ రించుకునే అవకాశం ఉందన్నా రు. అనంతరం పోటీ లో ఉన్న అభ్యర్థులు ఆయా అవార్డులలో ఎంతమంది ఉన్నారో ప్రకటించ డం జరుగుతుందని అందులో పార్టీ అభ్యర్థులకు పార్టీ గుర్తు లు, ఇతరులకు ఎన్నికల కమి షన్ ద్వారా వేరే గుర్తులు కేటా యించడం జరుగుతుందన్నారు

## నేడు ఆర్.డి.ఓ. ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్ల సమావేశం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 02ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణములో 3వ తేదీ మంగళవారం మహాశివరాత్రి కళ్యాణమహోత్సవముల బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర ఏర్పాట్ల గురించి హుజూర్నగర్ ఆర్.డి.ఓ. శ్రీనివాసులు సారధ్యంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి సోమవారం తెలిపారు. లక్షలాదిమంది భక్తులు పాల్గొనే 5రోజుల తిరునాళ్ళజాతర ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందెములు, ఆటలపోటీలు, లైటింగ్ ప్రభలు ఏర్పాట్ల గురించి చర్చించేందుకు అన్ని శాఖల అధికారులు, గ్రామపెద్దలు, సిమెంట్ పరిశ్రమల అధికారులు, జాతర కమిటీల సభ్యులు తప్పనిసరిగా పాల్గొని మహాశివరాత్రి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.




# తెలుగు యువత పట్టణ అధ్యక్షునిగా నందిగామ నగేష్ నియామకం...

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ తెలుగు యువత హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షునిగా నంది గామ నగేష్ ను నియమి స్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. సోమవారం టీడీపీ ముఖ్య నాయకుల అభి ప్రాయాల మేరకు పార్టీ ని బలోపేతం చేసేందుకు క యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా తెలుగు యువత పట్టణ అధ్యక్షునిగా నియమితు లైన నందిగామ నగేష్ మాట్లాడుతూ యువత నిరుద్యోగ సమస్యల పరి ష్కారం కొరకు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తాన ని అన్నారు. ఈ కార్యక్ర మం లో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు వల్లపు దాసు కోటయ్య గౌడ్, గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పోలగా ని సురేష్ గౌడ్, టిఎన్టియు సి నాయకులు గుండె బో యిన వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నామినేషన్ల ఉపసంహరణ

నేరేడుచర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో సోమవారం 2 నామినేషన్లను ఉపసంహరించు కున్నట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు, ఈ నెల 3న మంగళవారం సాయంత్రం 3:00 గంటల వరకు మాత్రమే నామినేషన్ లు ఉపసంహరణ చేసుకొనుటకు ధరఖాస్తులు స్వీకరించ బడునని, మూడు గంటల తర్వాత ఉపసంహరణ దరఖాస్తులు స్వీకరించమని పేర్కొన్నారు

# సినీ నటుడు రఘునాధ రెడ్డి మృతి పట్ల సంతాపం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల, టీవీ సినిమా నటుల రఘునాథ రెడ్డి మృతి బాధాకరమని రంగస్థలం డాన్స్ అకాడమీ అధ్యక్షులు, సీనియర్ కళాకారుడు దొంతగాని సత్య నారాయణ అన్నారు. సోమవారం స్థానిక కళాకారుల తో కలిసి దివంగత రఘునాథ రెడ్డి చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక నాటకాల లో ఉత్తమ విలన్, నటుడుగా ఎన్నో వందల బహుమతులు అందుకుని అనేక నాటక కళా పరిషత్ ల తో సన్మానాలు సత్కారాలు పొంది గొప్ప కళా కారులుగా పేరు తెచ్చుకున్న ఆయన మృతి ఎంతో బాధాకర మన్నారు. హుజూర్ నగర్ ప్రాంతంలో కళాకారులు నిర్వహించిన అనేక కార్యక్ర మాలకు ఆయన హాజరయ్యా రని స్థానిక కళాకారులు ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు. అందరి ఆప్తమిత్రుడు రఘునాథ్ రెడ్డి మరణం పట సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపా రు. ఈ కార్యక్రమము లో డాన్స్ మాస్టర్ లు కస్తాల వీరబాబు తుమ్మ కొమ్మ నాంజి, కళాకారు లు జొన్నలగడ్డ గోవింద్ దొంత గాని మణిదీప్, ఇట్టిమల్ల వినో ద్, శ్రీనివాస్ లాజర్, అశోక్ తది తరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న సుధాకర్ నాయక్

తుర్కపల్లి ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం బద్దు తండాకు చెందిన మాదోత్ సుధాకర్ నాయక్ ఆదివారం తుర్కపల్లి మండలం నుండి పని నిమిత్తం కారులో వరంగల్ కు వెళ్తున్న క్రమంలో జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన సముద్రాల వెంకటయ్య కుటుంబ సభ్యులకు లిఫ్ట్ ఇచ్చినట్టు తెలిపారు. వారు దిగిపోయే సమయంలో తమ బ్యాగులో ఉన్న ఐదు కులాల బంగారు ఆభరణాలు ,70 తులాల వెండి కారులోనే మర్చిపోయి వెళ్లారు. అది తెలుసుకున్న సుధాకర్ నాయక్ స్టేషన్ఘన్పూర్ కి వెళ్లి వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా బంగారం పోగొట్టుకున్న బాధిత కుటుంబ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

**సుధాకర్ నాయక్ ను సన్మానించిన మండల నాయకులు**

మానవత్వం చాటుకొని పోగొట్టుకున్న బంగారాన్ని బాధిత కుటుంబానికి అందజేసిన సుధాకర్ నాయక్ ను తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, పెండెం జ్ఞానేశ్వర్ ,పలుగుల శ్రీనివాస్ ,ఇమ్మడి శివ సాయి, శ్రీశైలం, కళ్యాణ్ కొండల్, పులిగిల్ల స్వామి, నరసింహ నాయక్, తరుణ్ శ్రీహరి, చాగంటి మహేష్ ,మెరుగు అశోక్ కొత్త ప్రణీత్ రెడ్డి, బేతాళ హరిబాబు, పెండెం బాలరాజు, రాళ్ల బండి సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు

## అవకాశం ఇచ్చి గెలిపించండి.,వార్డు ప్రజలకు అండగా ఉంటా..



. ఆలేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో సోమవారం బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బోట్ల సంపత్ ఇంటింటి ప్రచారాన్ని జోరుగా, వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని వార్డు ఓటర్లను కోరారు. బీజేపీ పార్టీ అగ్ర నాయకత్వ ఆశీస్సులతో, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. వార్డులోని ప్రజల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వార్డులో తాగునీటి ఎద్దడి, వీధి దీపాల సమస్యలు, అధ్వాన్నంగా ఉన్న రోడ్ల పరిస్థితిని మెరుగుపరుస్తానని పేర్కొన్నారు.వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపిస్తే, గెలిచిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని బోట్ల సంపత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కందుల శంకర్, భాను ప్రసాద్, బబ్లు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



రాజాపేట ఫిబ్రవరి 2 ప్రభాతవా

రాజాపేట మండలం నమిల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో నాగబంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై లింగారెడ్డి తోపాటు పలువురు పోలీసులు ద్విచక్ర వాహనాలను కార్లలను తనిఖీ చేశారు. సరిగ్గా కాగితాలు లేని, డ్రైవింగ్ లైసెన్ హెల్మెట్ లేని వాహన చోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ డ్రైవింగ్ లైసెన్సు గుర్తింపు కాగితాలు తప్పకుండా ఉండాలని ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని ఎస్సై చెప్పారు.

## మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఆలేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మున్సి పాలిటీ 2వ సాధారణ మున్సి పాలిటీ ఎన్నికలలో భాగంగా ఆలేరు మున్సి పాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రం, నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియతో పాటు ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఓ లు ఆంజనేయులు, దూడల వెంకటేష్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4న, ఇసుక వేలం పాట

రాజాపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తు పట్టుబడిన 12 ట్రాక్టర్ల ఇసుక ఈనెల 4వ తేదీన వేలంపాట వేసున్నట్లు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ సోమవారం తెలిపారు. రాజపేట మండలం రఘునాథపురం వాగు నుండి ఇసుక అక్రమ రవాణా రెవెన్యూ, పోలీస్ శాఖ జయింట్ ఆపరేషన్ లో 12 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల యజమానులకు జరిమానా విధించినట్లు చెప్పారు. బేగంపేట రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భావి వద్ద ఉన్న నాలుగు ట్రాక్టర్ల ఇసుక డంపును కూడా స్వాధీనం చేసుకున్నట్లు అట్టి ట్రాక్టర్ల లోని ఇసుకను కుడా బుధవారం 4వ తేదీ ఉదయం 11:30 నిమిషములకు రాజాపేట మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో వేలంపాట వేయబడుతుందని వేలం పాటలో పాల్గొనే వారు మనిషికి ఒక్కొటికి ఐదువేల రూపాయలు ధరావత్ చెల్లించి పాల్గొనాలన్నారు. వేలంపాటలో ధర ఎక్కువ పలికిన వారికి ఇసుకను కేటాయించబడుతుందని, వేలంపాట పూర్తయిన వెంటనే, వేలంపాట పూర్తి సొమ్మును చెల్లించి వెంటనే ఇసుకను స్వాధీన పరుస్తామని మండల తహసిల్దార్ ప్రదీప్ తెలియజేశారు.

## దివ్యాంగ విద్యార్థి అనన్య జన్మదిన వేడుకలు

రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాజాపేట లోని భవిత సెంటర్ దివ్యాంగ విద్యార్థి అనన్య జన్మదినం సందర్భంగా సోమవారం దివ్యాంగ చిన్నారులు, అంగన్వాడి చిన్నారుల మధ్యన కేకు కట్ చేయించారు. ఈ కార్యక్రమానికి రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ , ఉప సర్పంచ్ నెమిల కేదారి గౌడ్, రాజపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు, ఆయమ్మలు పాల్గొన్నారు. అనన్య ఉన్నత విద్యలు చదవాలని అభినందిస్తూ సన్మానం చేసారు.

## అంగన్వాడి కేంద్రానికి సాయం

రాజాపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రానికి సోమవారం వార్డ్ సభ్యురాలు శ్రీరాముల కరుణాకర్ కవిత సోమవారం అంగన్వాడి పిల్లలకి ఆడుకోవడానికి బాల్స్, పిల్లలు పడుకోవడానికి చాపలు అందించారు. అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## ఆలేరు ల్లో నలుగురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహర ణ

ఆలేరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:

రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నారు. 3వ వార్డు నుండి బేతి రాములు, 5వ వార్డు నుండి మోరిగాడి వెంకటేశ్వర్లు, 8వ వార్డు నుండి పాశికంటి ఉమాదేవి, 10వ వార్డు నుండి హసీనా బేగం తమ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ఉపసంహరించుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ కృష్ణా రెడ్డి, కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి. ఆంజనేయులు, ఎం. సత్యాంజనేయ ప్రసాద్, పి. అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఎం. తిరుపతి రెడ్డి, కే. ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి, సిహెచ్. ఉదయ్ కుమార్, మేనేజర్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట వార్త

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ప్రణీత ఎంపిక

రాజాపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఛత్తీస్‌ఘఢ్‌లో నిర్వహించబడనున్న ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు రాజాపేట మండలం "దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని "గుల్లెన ప్రణీత (9వ తరగతి)"ఎంపికైనట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ మధు సోమవారం తెలిపారు. నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి నందు ఈ సంవత్సరం జనవరి 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున ప్రణీత పాల్గొని ప్రతిభ కనబరచడంతో ఆమెను జాతీయస్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని ప్రణీతను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్, ఉప సర్పంచ్ వెంకటేష్,, అభినందించారు.

## అశోక్ కుటుంబ సభ్యుల నిర్ణయం అభినందనీయం

రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాజపేట మండలం బేగంపేటకి చెందిన గీత కార్మికుడు తులసి అశోక్ గౌడ్ వృత్తి లో భాగంగా చెట్టు ఎక్కే క్రమంలో కింద పడి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యి అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని చనిపోతూ కూడా మరొకరికి ప్రాణాలు కాపాడిన కుటుంబానికి రాజాపేట మండల కల్లు గీత కార్మిక సంఘం తరుపున పరామర్శించి నరాజాపేట కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ తరుపున 5,000 రూపాయల నగదు కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు, రాజాపేట ఉప సర్పంచ్ నెమిల కేదారీ గౌడ్ 50 కిలో ల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమిల మహేందర్ గౌడ్ , మండల శాఖ ఉపాధ్యక్షులు భీమగని గోపాల్ గౌడ్ , వరుణ్ రమేష్ గౌడ్, జెల్ల పెద్ద రమేష్ గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగ నరేష్ గౌడ్, సహాయ కార్యదర్శి బొంగోని నరసింహులు గౌడ్, మండల కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు జెల్ల బిక్షపతి గౌడ్ , పాండవుల బస్వరాజు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బాహుపేట వెంకటయ్య గౌడ్, కార్యదర్శి సత్తయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం సభ్యులు దాసరి అంజయ్య గౌడ్ , పేట కిష్టయ్య గౌడ్, నరసింహులు గౌడ్ ,రంగ బాల నర్సయ్య గౌడ్ గణేష్ గౌడ్, పాల్గొన్నారు

## రాజపేటలో ఏడుకొండల స్వామి వ్రత పూజలు

.. రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని ఉప్పల స్వప్న నివాస గృహం లో శ్రీ ఏడుకొండల స్వామి వారి వ్రత పూజ చెల్లింపు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరిగింది. ఆర్యవైశ్య మహిళలు, జై శ్రీమన్నారాయణ భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మూడవ విడత ఎనిమిదవ వారం ఈ పూజా కార్యక్రమం స్వప్న నిర్వహించారు. ఉదయం నుండి మొదలుకొని రాత్రి వరకు కార్యక్రమం జరిగింది. వ్రత సంకల్పాన్ని శ్రద్ధ తో జరిపారు. ఈ సందర్భంగా లలిత సహస్ర పారాయణం విష్ణు సహస్ర పారాయణం హనుమాన్ చాలీసా ఇతర పారాయణలో సామూహికంగా చేపట్టారు మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వాదం జరిగింది.

## కాల్వ ద్వారా నీరు తెచ్చి...మాట నిలబెట్టుకోవాలి..

. రాజాపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అని మండలంలోని పుట్టగూడెం రైతులు సోమవారం కోరారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వీడియో వేదికగా కోరారు. గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన కాల్వ పనులు మొదలుపెట్టి,8 కిలో మీటర్లు సొంత డబ్బులు పెట్టి కాల్వ తవ్వి తపాసుపల్లి నుంచి మండలంలోని అన్ని చెరువులు నింపడంతోపాటు, పుట్టగూడెం వరకు కాల్వ ద్వారా నీరు తరలిస్తానని మాట ఇచ్చారని... ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతులకు మేలు చేయాలని కోరారు. కాల్వ తో నీరు రాజాపేట మండలంలో పారిస్తే మళ్లీ ఎమ్మెల్యే గా ఎన్నుకుంటామన్నారు. లేకుంటె రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.




# బాలలను వెట్టిచాకిరికి గురిచేస్తే చర్యలు తప్పవు

**బాలల వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**

**సూర్యాపేట, జనవరి 02, ప్రభాతవార్త:**

వెట్టిచాకిరి కి, నిరాదరణకు గురైన బాలబాలికలకు, తప్పిపోయి వచ్చిన బాలలను గుర్తించి సంరక్షి ంచడం లో బాగంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు అన్నారు, జిల్లాలో జనవరి నెలలో నెలరోజుల పాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, జిల్లా సంక్షేమం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను పగడ్బందిగా నిర్వహించామని తెలిపినారు. ఆపరేషన్ స్మైల్ పూర్తయిన సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి స్మైల్ కార్యక్రమంలో బాగా పని చేసి ఎక్కువ పిల్లలను సంరక్షి ంచడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 176 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షులకు క్షేమంగా అప్పగించడం జరిగినదని అన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 56 మంది బాలలు ఉండగా వీరిలో , 49 మంది బాలురు, 7 గురు బాలికలు ఉన్నారు, ఇలాంటి నేరాలకు పాల్పడితే అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, పోలీస్ ఐటి అర్ఎస్ఐ రాజశేఖర్, చైల్డ్ సంరక్షణ అధికారులు రవి, నాగుల మీరా, స్మైల్ బృందం ఎస్ఐ మల్లేశం, ఏఎస్ఐ వెంకన్న, స్మైల్ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం

**తుంగతుర్తి . ఫిబ్రవరి 2. ప్రభాతవార్త:**



ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు కేటాయించడం లో పక్ష పాత వైఖరి చూపించిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన వ్యవసాయ్నరగానికి, రైల్వే, విమానయానా రంగాలకు నిధులు కేటాయించ లేదన్నారు. ఉపాధి కల్పనా రంగం లో కూడా సరియైన నిధులు కేటాయించడం లో బిజెపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలు 8 మంది. కాంగ్రెస్ ఎంపీ లను. 8 మంది బిజెపి ఎంపీ లను గెలిపిస్తే రాష్ట్రానికి నిధులు తేవడం లో విఫల మయ్యారని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వం లో ఎంపీ లను గెలిపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నిధులు రాబట్టడం లో వైఫల్యం చెందిందని. అందుకే ప్రజలు వాస్తవ రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని. కాంగ్రెస్, బిజెపి పార్టీ లకు భవిష్యత్ లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.. తిరిగి రాష్ట్రం లో కెసిఆర్ ప్రభుత్వం తెచ్చే విధంగా ప్రజలు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు తునికి సాయిలు గౌడ్ గోపగాని రమేష్ గౌడ్, చింతకుంట్ల భాస్కర్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లిలో కోటి రూపాయల గెస్ట్ హౌస్ నిర్మాణం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 02(ప్రభాతవార్త):**



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి పర్యాటక శాఖ పెద్ద ఎత్తున ముందుకొస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఆయన, అర్వపల్లి దేవాలయ పరిసరాల్లో పర్యాటక సదుపాయాలను విస్తరించే భాగంగా కోటి రూపాయల వ్యయంతో గెస్ట్ హౌస్ నిర్మించనున్నట్లు ప్రకటించారు. దీనికి ఎమ్మెల్యే సామేలు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కిషన్ రావు, బైరబోయిన సైదులు, కోమటి సోమయ్య, ధర్మకర్తలు శ్రీధర్ రెడ్డి, సోమయ్య, రాగి అనిల్, కొప్పోజు వెంకన్న,బైరబోయిన నాగేష్, ఎస్ అనిల్, రాహుల్, రమేష్,చీదరి నాగరాజు, రాంబాబు అయ్యగార్, పవన్, ఆనంద్ తో పాటు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఫామ్ కొరకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు



**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం లోని 25వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు కోడి శివ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా బీఫామ్ రాకపోవడంతో జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని చెప్పారు. గత మున్సిపాలిటీ ఎన్నికల ముందు కూడా బీఫామ్ ఇచ్చినట్లు ఇచ్చి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి స్వర్గీయ దామోదర్ రెడ్డి ఉంటే తనకు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం వచ్చి ఉండేదని తెలిపారు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పార్టీ ఆదేశాలను పాటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నానని పార్టీ తనకు కౌన్సిల్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

## అడివెంల సబ్‌స్టేషన్‌లో నేడు విద్యుత్ అంతరాయం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 02 (ప్రభాత వార్త):**

మండలంలోని 33/11 కేవీ అడివెంల సబ్‌స్టేషన్‌లో వేసవి సంసిద్ధత పనుల కారణంగా నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి వాసా శ్రీకాంత్ తెలిపారు. తిమ్మాపురం, అడివేముల, కుమ్మరిగూడెం, కుంచెమర్తి, ఉయ్యాలవాడ గ్రామాలకు ఈ అంతరాయం వర్తించనుండగా, తాత్కాలిక అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు

## అర్వపల్లిలో సందీప్ హైర్ స్టైల్ సెల్యూన్ ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 02 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రంలో సందీప్ హైర్ స్టైల్ సెల్యూన్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, అర్వపల్లి టౌన్ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరై సందీప్‌కు ఆశీర్వచనాలు అందించారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీనివాస్, నాయకులు పోతరాజు శ్రీను, వార్డు సభ్యులు లింగంపల్లి సైదులు, మేడి సంపత్, సాయిని వీరస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్, అంకిరెడ్డి అంజి, కోమారి మల్లయ్య, చిల్ల సైదులు, సాయిని శేఖర్, కోటి ప్రసాద్, కోమారి విష్ణు, భైరబోయిన కళ్యాణ్, కోమారి సిద్దార్థ, చింటు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులకు బీఫారాలు అందజేత

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**



తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశంలో ఏర్పాటు చేసి తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేసే అభ్యర్థులకు భీ ఫాం లు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సోమవారం నాడు అందజేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసి, బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా అందరు కలిసి పనిచేసి, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఆయన వెంట తిరుమలగిరి మున్సిపాలిటీ సమన్వయకర్త బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ నాయకులు పోటీ చేసే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

## ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి



**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పనికెర లక్ష్మీ ్మ యాదగిరి సోమవారం నాడు వార్డులో ఇల్లు తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే ఒకటో వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని ఆమె తెలిపారు గతంలో జరగనివి అన్ని పనులు చేయిస్తానని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ గారు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెబిఎమ్ డ్రైవర్ లను వేధిస్తున్న యూనివర్సల్ ఆపరేషనల్



## మేనేజర్ విలేకరుల సమావేశంలో డ్రైవర్లు, సిబ్బంది ఆవేదన

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

:జెబిఎమ్ బస్సులలో పనిచేసే డ్రైవర్ లను జెబిఎమ్ సంస్థ కు సంబంధించిన సూర్యాపేట యూనివర్సల్ ఆపరేషనల్ మేనేజర్ వేధింపులకు గురిచేస్తున్నాడని, సమస్యలు తెలియజేస్తే చాట్ కంట్రోలర్ కు చెప్పి డ్యూటీ లు వేయవద్దని గ్రూప్ నుంచి తొలగించమని విధులకు రావద్దని బెదిరింపులకు గురి చేస్తున్నాడని పలువురు సిబ్బంది, డ్రైవర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆర్టీసి డిపో వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో జెబిఎమ్ ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ లు, సిబ్బంది మాట్లాడుతూ డ్రైవర్ లకు ఐడి కార్డులు ఇవ్వడంలేదని, వేతనం ఎంత ఇస్తారో చెప్పడం లేదని, ఎలక్ట్రిక్ బస్సులకు హారన్ కూడా తక్కువగా ఉంటుందని దానివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్సు లకు ఏదైనా డ్యామేజ్ జరిగితే డ్యామేజ్ కి సంబంధించిన అమోంట్ ను డ్రైవర్ల దగ్గర వసూలు చేసి జేబీఎం సంస్థకు చెల్లించకుండా తిరిగి డ్రైవర్ల వేతనాల్లో

చౌటుప్పల్ వార్త



## చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిల్ కు కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ లోని 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు.1వ వార్డు అభ్యర్థిగా కోనసం రాకేష్ రెడ్డి (ఓసీ, రెడ్డి), 2వ వార్డు అభ్యర్థిగా సుర్వి మంజుల నర్సింహా గౌడ్ (బీసీ,గౌడ్), 3వ వార్డు అభ్యర్థిగా పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ( ఓసీ" రెడ్డి), 4వ వార్డుకు ఇప్ప వెంకటేష్ (ఎస్సీ మాదిగ), 5వ వార్డు కు కొండూరి ధర్మేందర్(బీసీ గౌడ్), 6వ వార్డుకు రావుల వసంత స్వామి (బీసీ, రజక), 7వ వార్డు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ( ఓసీ, రెడ్డి), 8వ వార్డు బద్రి గాలయ్య (ఎస్సీ మాదిగ), 9వ వార్డు మొగుదాల పావని రమేష్ గౌడ్( బీసీ గౌడ్ ), 10వ వార్డుకు దేవ రమ్య రాజు (బీసీ, ముదిరాజ్), 11వ వార్డుకు గోశిక వినయ్ కుమార్( బీసీ ,పద్మశాలి), 12వ వార్డుకు పాక చిరంజీవి (బీసీ, యాదవ్), 13వ వార్డుకు బత్తుల వాణి విప్లవ్ (బీసీ గౌడ్), 14వ వార్డుకు ఊదుగు జ్యోతి రమేష్ (బీసీ గౌడ్), 15వ వార్డుకు అంతటి విజయలక్ష్మి బాలరాజు (బీసీ, గౌడ్), 16వ వార్డుకు వెన్ రెడ్డి సంధ్య రాజు (బీసీ మున్నూరు కాపు), 17వ వార్డుకు పస్తం మల్లమ్మ గంగరాములు( ఎస్సీ,బుడగ జంగాలు), 18వ వార్డు కు గుగులోతు అరుణ శంకర్ నాయక్ (ఎస్టీ ,బంజారా), 19వ వార్డుకు పిల్లలమర్రి మధుసూదన్ (పద్మశాలి, బీసీ), 20వ వార్డుకు మహమ్మద్ హన్ను (ముస్లిం మైనార్టీ)లను ఎంపిక చేస్తూ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పేరా మిగతా ఆశావహులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను సోమవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప సంహరించు కున్నారు.

## తెలంగాణపై కేంద్రం మరోసారి ద్రోహం

**. ఇది వివక్షా బడ్జెట్: డా. రేఖ బోయలపల్లి**

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త)**



:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2026 తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ అని, ఇది బహిరంగ వివక్షకు నిదర్శనమని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి సోమవారం పత్రిక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం కోరిన ..1.5 లక్షల కోట్ల సహాయాన్ని కేంద్రం పూర్తిగా ఖాళీ చేతులతో తిరస్కరించిందని, ఇది తెలంగాణ ప్రజల్ని అవమానించే నిర్ణయమని ఆమె మండిపడ్డారు. "తెలంగాణను పన్నుల కోసం మాత్రమే దోచే కేంద్రం.. అభివృద్ధి విషయానికి వస్తే పూర్తిగా ముఖం తిప్పుతోంది. ఇది ఆర్థిక విధానం కాదు !! రాజకీయ కక్ష సాధింపు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.తెలంగాణకు అతి కీలకమైన ట్రిపుల్ ఆర్ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మూసీ రివర్ ఫ్రంట్, నూతన రైల్వే లైన్లు, గ్రీన్‌ఫీల్డ్ రోడ్లు, డ్రై పోర్ట్, నూతన విమానాశ్రయాలు,పి ఎం ఏ వై హౌసింగ్, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ఏ ఒక్క ప్రాజెక్టుకూ రూపాయి కేటాయింపులు లేకపోవడం రాష్ట్ర భవిష్యత్తుపై దాడి చేసినట్టేనని ఆమె పేర్కొన్నారు."ఈ ప్రాజెక్టులను నిలువరించడం అంటే తెలంగాణ అభివృద్ధి శ్వాసనాళాన్ని కత్తిరించినట్టే" అని ఆవేదన వ్యక్తం చేశారు."ఈ బడ్జెట్ తెలంగాణపై విధించిన శిక్ష. మోదీ సర్కార్ రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిరాకరించి ద్రోహం చేసింది. తెలంగాణ ప్రజలు అడుగుతున్నది భిక్ష కాదు !! రాజ్యాంగబద్ధమైన హక్కు" అని రేఖ బోయలపల్లి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు పోరాటాల గడ్డలో పుట్టినవారు కాబట్టి ఈ ద్రోహాన్ని ఎప్పటికీ మన్నించరని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నుంచి గ్రామాల వరకూ భారీ స్థాయిలో ఉద్యమం చేస్తుందని హెచ్చరిక పలికారు. కేంద్రం వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీతో పాటు పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఓటర్ స్లిప్పుల పంపిణికి రాజకీయ పార్టీలు సహకరించాలి

**మిర్యాలగూడ,జనవరి 2 ప్రభాతవార్త**

రెండవ సాధారణ ఎన్నికలు 2026 భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణికి రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఓటర్ స్లిప్పులను జిరాక్స్ కాపీల కింద తీసి పంపిణీ చేయడం కూడా నేరమే అన్నారు.కావాలనుకుంటే టిఎస్సి ద్వారా ఫోటో లేని ఓటర్స్ స్లిప్పులను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. డి ఆర్ సి సెంటర్ మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్



కమిటీ గోదాముల్లో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పంపిణీకి పోలింగ్ మూడు రోజుల ముందే పూర్తి కావాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య యాదవ్ బాలు, రాజకీయం పార్టీల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి,డబ్బికార్ మల్లేష్, ఇలియాస్, ప్రవీణ్ కుమార్, నోడల్ ఆఫీసర్ బక్కయ్య, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

## యువత యోగాసనాలు వైపు నడవాలి

**సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి 2 ప్రభాతవా**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వే భవంతు సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానాన్ని నిషేధించాలని యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా సన్మార్గంలో యోగా ధ్యానం ఆధ్యాత్మిక వైపు వెళ్లాలని కోరుతూ స్థానిక మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూయువత మేలుకో మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులో నీ బతుకును ఆగం చేసుకోవద్దు నీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు మత్తు కాదు నీ ఆరోగ్యమే ముఖ్యం. యోగ-ధ్యానంతో జీవితాన్ని మెరుగుపరుచుకో. రోజూ మద్యం సేవించడం వలన శరీర ఆరోగ్యం క్షీ జిస్తుంది, . మద్యం ద్వారా కొంత ఆదాయం వచ్చినా, ప్రజల ఆరోగ్యం, కుటుంబ శాంతి, పని సామర్థ్యంపై పడే దుష్ప్రభావం ఆ ఆదాయానికి ఎన్నో రెట్లు ఎక్కువ. మునుగోడు శాసనసభ్యుడు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి తన నియోజకవర్గంలో మద్యం దుకాణాలు మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే, పర్మిట్ దుకాణాలు సాయంత్రం 6 గంటల నుండి మాత్రమే తెరుచుకోవాలి అని నిర్ణయం తీసుకోవడం ప్రజల ఆరోగ్యానికి, గ్రామీణ పనిసంస్కృతికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మద్యం అమ్మకాలు నెమ్మదిగా తగ్గుతూ వస్తే యువత మద్యానికి దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అని మాదకద్రవ్యాలు బారిన పడకుండా ఉంటారు . మన రాష్ట్రంలో కూడా మద్యం అమ్మకాలను దశలవారీగా అమ్మకాలను తగ్గించే ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ చర్యలు గ్రామీణ పనిసంస్కృతిని బలోపేతం చేస్తాయి. దేశం ,రాష్ట్రం మన ప్రాంత అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం, ఉత్పాదకత కీలకం. మద్యం వినియోగాన్ని తగ్గించడం అనే రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ఈ నిర్ణయం నెరవేరుస్తోంది. ఈ సరైన దిశలో తీసుకున్న చర్యలు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ విద్యాసాగర్ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి, ఆయుష్ యోగ శిక్షకులు సైదులు, ప. సాత్విక్, వార్డ్ మెంబర్లు శివ వనజ రమ్య శంకర్ , గద్దం యాదయ్యజాన్ని, పి. పాపయ్య, మాజీ సర్పంచ్లు చెన్నగోని విజయ లక్ష్మి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీస్ అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**నూతనకల్.. ఫిబ్రవరి 02 ప్రభాతవార్త...**




. కర్ల రాజేష్ మృతి కారకులైన ప్రతి ఒకరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని కర్ల రాజేష్ సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన రాజేష్ మృతికి కారకులైన పోలీస్ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిందితులను కాపాడంలో ప్రజా ప్రతినిధులు ముందు వరుసలో ఉన్నారని వారికి ప్రజాక్షేత్రంలో శిక్షలు తప్పవని తెలిపారు ఇకనైనా అణగారిన వర్గాలు ఏకమై రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ పరశురాములు పాల్వాయి బాలయ్య మున్న మల్లయ్య యాదవ్ మద్ది సంజీవరెడ్డి కందాల శంకర్ రెడ్డి గంట నాగయ్య మహేశ్వరం మల్లికార్జున్ గాడిదల లింగరాజు అంజ పెళ్లి నరసమ్మ బత్తుల శ్రీశైలం కందుకూరి నగేష్ కాటేపల్లి దేవకుమార్ నకిరేకంటి మధుసూదన్ ఏక స్వామి చిరంజీవి మధు తదితరులు పాల్గొన్నారు

# ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

## అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునే మంచి అవకాశం ప్రజలకు వచ్చిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయడం, ప్రతి వార్డును ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 9వ, 10వ వార్డుల్లో బీర్ల ఐలయ్య కాలినడకన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"అభివృద్ధి చేసుకునే అవకాశం ఇది. కష్టాలు, కన్నీళ్లు, ఇబ్బందులను తొలగించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి. మమ్మల్ని ఆశీర్వదించి ఓటు వేయండి" అని ప్రజలను కోరారు.9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సాదునేని ధనలక్ష్మి -మధుకర్, 10వ వార్డు అభ్యర్థి గుండ్లపల్లి వాణి-భరత్ గౌడ్‌లతో కలిసి ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అన్ని వర్గాలకు న్యాయం:గత పాలనలో జరిగిన లోపాలను ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.పట్టణ అభివృద్ధికి



ప్రాధాన్యం:కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజల మద్దతు లభిస్తే యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర శ్రీశైలం, చైతన్య మహేందర్ రెడ్డి, కానుగు బాలరాజు, బందారపు బిక్షపతి, గుండు నరసింహా గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, డాక్టర్ ముడుంబై గిరిధర్, కలకుంట్ల బాల నర్సయ్య, సుడుగు జీవన్ రెడ్డి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, వంగపల్లి అరుణ్ కుమార్, సాధునేని మధుకర్, కైరం కొండ వినోద్, మాటూరి నవీన్, కాటమరాజు, పశ్చిమట్ల మనోజ్, ఆకుల నరసింహ, కుమార్‌తో పాటు కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖరారైన బిజెపి అభ్యర్థులు

చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికలకు 12 వార్డులకు గాను బిజెపి అభ్యర్థులను సోమవారం ప్రకటించారు. ఒకటో వార్డు రుద్రవరం లింగస్వామి, రెండవ వార్డు గుండాల పవిత్ర, మూడో వార్డు పాల శ్రీలత, నాల్గవ వార్డు ఉంద్రాతి నాగరాజు, ఐదవ వార్డు నరసమ్మ, ఆరో వార్డు గంజి గోవర్ధన్, ఏడవ వార్డు పాల లక్ష్మమ్మ, 8వ వార్డు మాస శ్రీనివాస్, 9వ వార్డు కురేళ్ల శ్రీను, పదవి వార్డు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, 11వ వార్డు దుడ్డు భాగ్యమ్మ, 12వ వార్డు సుంచు అశ్విని లను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ప్రకటించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారాలు అందచేత

చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఫారంలను నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు చిట్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ లకు అందజేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని నాయకులు ఆకాంక్షించారు. పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసింహ, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, పాటి మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కు చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ తండ్రి దాసరి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే వేముల వీరేశం లచ్చయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన దైద

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02



నెమ్మాని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్నాటి వెంకన్న గౌడ్ తండ్రి అంజయ్య గౌడ్ దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో అమ్మనబోల్ సర్పంచ్ కొంపెల్లి సైదులు, బి.వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య,ఔరవాణి సర్పంచ్ పరమేష్,చిన్న తుమ్మల గూడెం సర్పంచ్ మహేష్,తొండ్లయి సర్పంచ్ చింత శరత్,షాపెల్లి సర్పంచ్ మంజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్‌లో మేకల పావనికి డాక్టరేట్

కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,



స్థానిక కట్టంగూరు లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మేకల సాంబయ్య బిక్షమమ్మల ప్రథమ పుత్రిక మేకల పావనికి ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం డాక్టరేట్ ను అందించింది. కాగా పావని 2019 సంవత్సరంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఎన్ టి ఏ నెట్ నిర్వహించే పరీక్షలలో అగ్రభాగాన నిలిచి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ జెఆర్ఎఫ్ సాధించింది. జే ఆర్ ఎఫ్ ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో పీహెచ్డీ అడ్మిషన్ పొందింది. అనంతరం కామర్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య మార్గదర్శకంలో 5 సంవత్సరాలు కష్టపడి నల్లగొండ జిల్లాలోని ఎకో టూరిజం మరియు పిలిగ్రిమి టూరిజం మధ్యన కంపారిటివ్ స్టడీ చేసి 350 పేజీల పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించింది. ఇవాలేషన్ అనంతరం నిన్న డాక్టరేటును ప్రధానం చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ అఫీషియల్ గా విడుదల చేశారు. అయితే ఈమె ఇప్పటికే అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏ ఎస్ ఓ) గా ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు హైదరాబాదు లోనే నిర్వహిస్తున్నారు. మేకల పావని కి డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత పేద దళిత కుటుంబ నేపథ్యం నుంచి అత్యున్నత డాక్టరేట్ అందుకోవడం అందరికీ ఆదర్శమని పలువురు కొనియాడారు.

## పుట్టినరోజున ప్రతి ఒక్కరు మొక్క నాటాలి

ప్రకృతి సేవలో చిన్నారి



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02** పెరుగుతున్న కాలుష్యానికి భావితరాలు బలికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆలోచనతో ఆరవ తరగతి చిన్నారి తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతి పై మమకారాన్ని చాటుకుంది. మండలంలోని చిన్న నారాయణపురం లో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని కొమ్ము రేణు శ్రీ, తన పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచింది. సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ శమంతకమణి, పి ఈ టి జ్యోతి, తల్లిదండ్రులు కొమ్ము యాదగిరి రమణ లతో కలిసి పాఠశాల ఆవరణలో పూల మొక్కను నాటారు. ఈ సందర్భంగా చిన్నారి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న కాలుష్యానికి దీటుగా మొక్కలు పెంచితేనే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని,అందుకే తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి సంతృప్తి చెందానని అన్నారు.అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలని సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టానని ప్రతి ఒక్కరూ అనవసరపు ఖర్చులు చేయకుండా మొక్కలు నాటాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. చిన్నతనం నుండే ప్రకృతి పై మమకారంతో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సంకల్పించుకోవడం చిన్నారి యొక్క గొప్పతనమని, దీనిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని వారి వారి జీవితాలలో ముఖ్యమైనటువంటి రోజులలో ఒక మొక్కను నాటి సమాజ శ్రేయస్సుకు ముందుకు రావాలని పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## మాజీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02** నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు సూర అశోక్, బోయపల్లి నరసింహ, శంకర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారిపై తీవ్ర ఆందోళన

వైస్ ఛాన్సలర్ నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం....



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల భోజనంలో గుట్కా ప్యాకెట్ బయటపడిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. సోమవారం ఉదయం విద్యార్థులకు అందజేసిన జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్ రావడం విద్యార్థుల ఆరోగ్య భద్రతపై పెద్ద ప్రమాదంగా మారిందని ఏబీవీపీ నాయకులు మండిపడ్డారు.గతంలో కూడా అన్నంలో క్రిమికీటకాలు బయటపడిన సంఘటనలు ఉన్నప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యం, ముఖ్యంగా వైస్ ఛాన్సలర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు గిన్నెలతో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి తీవ్ర నిరసన తెలిపారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ ఎం జి యు అధ్యక్షులు హనుమాన్ చారి మాట్లాడుతూ"విద్యార్థుల ఆరోగ్యం కంటే యాజమాన్యానికి విద్యార్థుల హాజరు శాతం ముఖ్యమని పునరావృతమవుతున్న ఘటనలపై వైస్ ఛాన్సలర్ స్పందించకపోవడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారం అందించే వరకు తమ ఆందోళన ఆగదు" అని హెచ్చరించారు.సుమారు మూడు గంటల పాటు జరిగిన ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని వైస్ ఛాన్సలర్‌ను పిలిపించగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.అయితే హామీలు అమలు కాకపోతే మరింత భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఛత్రపతి, మోహన్,సుధీర్,అజయ్,నతీష్,శంకర్,సూర్య,విజయ్,వెంకటేష్, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ సీసీ రోడ్డు శంకుస్థాపనలో వివాదం

పాచిల్ల సర్పంచ్‌ను పిలవకపోవడంపై గ్రామస్తుల నిరసన




**గుండాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** గుండాల మండలంలోని పాచిల్ల గ్రామ పరిధిలో ఉన్న మోడల్ స్కూల్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాచిల్ల గ్రామ సర్పంచ్ అల్లంశెట్టి మహేష్ ను పిలవకపోవడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్‌ను పక్కనపెట్టి గుండాల గ్రామ సర్పంచ్ అయిలయ్య ను పిలిపించి శంకుస్థాపన చేయడంపై గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయాన్ని నిరసిస్తూ పాచిల్ల గ్రామానికి చెందిన ప్రజలు మోడల్ స్కూల్ ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధిని తప్పనిసరిగా ఆహ్వానించాల్సి ఉండగా, దాన్ని పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు ఆరోపించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న తమ సర్పంచ్‌ను అవమానించే విధంగా వ్యవహరించడాన్ని సహించబోమని గ్రామస్తులు హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంటూ, వెంటనే ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో నాయిని పుల్లారెడ్డి, కాలం బిక్షం రెడ్డి, పేరాల సోమయ్య, సిరిపురం బిక్షమయ్య, పందుల సోమయ్య, సిరిపురం ఎల్లయ్య, సిరిపురం సైదులు, పందుల నర్సయ్య, పందుల శ్రీరాములు, పందుల ఉపేందర్, పందుల వీరేశ్, సిరిపురం అఖిల్, పందుల జానీ, పందుల గణేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల నిరసనతో కొంతసేపు మోడల్ స్కూల్ పరిసర ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# మా బోనస్ ఎక్కడ..?

**రెండు నెలలుగా తలుపులు తట్టినా సమాధానం లేదు'**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 02(ప్రభాతవార్త)**

అర్వపల్లి మండలంలో సన్న వడ్లు పండించిన రైతులు బోనస్ డబ్బులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పుడు ముందుగా అమ్మిన రైతులకు బిల్లులతోపాటు బోనస్ జమ అయినా, తరువాత ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో మాత్రం రెండు నెలలు గడిచినా రూపాయి పడలేదు. అర్వపల్లి మండలంలోని ఆరు సన్నవడ్లు కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 65 వేల క్వింటాల ధాన్యం కొనుగోలు చేయగా, సుమారు మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు బోనస్ రూపంలో రావాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు ఒక్కరూ డబ్బులు అందుకోకపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.బోనస్ రాక రోజూ కొనుగోలు కేంద్రాలు, బ్యాంకులు, సూర్యాపేట పౌర సరఫరా శాఖ చుట్టూ తిరుగుతున్నా ఎటువంటి స్పందన రావడం లేదని రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. కాసర్లపాడు గ్రామానికి చెందిన చెరుకు తిరుపతయ్య, బందెల రామకృష్ణ, కొత్తగూడెం రైతులు ఘంట, సాల్మాన్, లింగంపల్లి వెంకటయ్య, రామన్నగూడెం నుండి రమావత్ నెహ్రు,



అర్వపల్లికి చెందిన సాయి రవి, సాయి ఉప్పలయ్యతో పాటు మరికొంతమంది తమ ఇబ్బందులు ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.పత్రికల్లో, టీవీల్లో "రైతులందరికీ బోనస్ జమ చేశాం" అని అధికారులు చెబుతున్నా.. గ్రామాల్లో మాత్రం డబ్బు రాక రైతులు అప్పుల్లో కూరుకుని నాట్లకు, పురుగు మందులకు, ఎరువులకు రోజువారీ అప్పులు తెచ్చి కొనుగోలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రైతు భరోసా రాకపోయినా పర్వాలేదు.. కానీ మా పండించిన పంటకు రావాల్సిన బోనస్ డబ్బులు వెంటనే మా ఖాతాల్లో జమ చేయాలి.. కనీసం దేనికో దేని పనికొస్తాయి" అని రైతులు వేడుకుంటున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

**బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని 4 అంగన్వాడి కేంద్రాల ఆరోగ్య లక్ష్మి ృ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో చిన్నారులను తీర్చిదిద్దడమే కాకుండా, వారి ఆరోగ్యం పై శ్రద్ధ చూపే కేంద్రాలుగా అంగన్వాడీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు పెంట బోయిన భాను శ్రీ, ఆరుముల్ల లావణ్య, బొడ్డు రజిత, కడెం సంపూర్ణ కిరణ్, మంద భాస్కర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత, ఆశ వర్కర్ సరిత, అంగన్వాడి టీచర్లు ఏ. శోభారాణి, రహీంన్నీసా బేగం, ఉప్పల అమల, ఎం. అనూష, ఆయా పద్మ తదితరులు ఉన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**ఈవో భవానీ శంకర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఈవో భవానీ శంకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరికొండపై ఆలయ పరిసరాలు, ప్రసాదాల క్యూలైన్లు, ధర్మ దర్శన క్యూలైన్లు, ప్రత్యేక దర్శన క్యూలైన్లు, విష్ణు పుష్కరిణి పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి, ధర్మ దర్శనానికి ఎంత సమయం పడుతోందో అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యూలైన్లలో వేచి ఉండే సమయంపై భక్తుల నుంచి వివరాలు సేకరించారు.అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ధర్మ దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు నీడ, తాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సౌకర్యాలు మెరుగుపర్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రసాదాల కోసం వేచి ఉన్న భక్తులకు రద్దీకి అనుగుణంగా సకాలంలో ప్రసాదం అందుతోందా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షి ంచారు. టికెట్ల కోసం వేచి ఉన్న భక్తులకు త్వరితగతిన టికెట్లు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.స్వామి అమ్మవార్ల దర్శనం భక్తులకు త్వరితగతిన జరిగేలా తగిన ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర్, ఏఈఓ రఘురాజన్ బాబు, ఎస్పీఎఫ్ అధికారులు, ఆర్ఐ శేషగిరి, ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

**గుండాల( మోత్కూర్ )ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల వ్యూహాన్ని మరింత పదునెక్కిస్తోంది. ఈ క్రమంలో మోత్కూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫామ్‌లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అందజేశారు. బీఫాం లు అందుకున్న వారిలోకాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు1వ వార్డు పల్లెర్ల వెంకన్న, 2వ వార్డు కూరెళ్ల ప్రమీలరాములు, 3వ వార్డు సుల్తాన్ మనోజ్‌కుమార్,4వ వార్డు కస్తూరి జ్యోతి, 5వ వార్డు మొగుళ్ల స్వాతి (సీపీఐ),6వ వార్డు గడ్డం స్వప్న సోమనర్సయ్య,7వ వార్డు గనగాని శైలజ నర్సింహ, 8వ వార్డు పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి,9వ వార్డు బీసు శ్రీకాంత్,10వ వార్డు వర్రె మహేందర్, 11వ వార్డు కారుపోతుల వెంకన్న,12వ వార్డు మెంట రమణనగేష్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ, మోత్కూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీ విజయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు ప్రజల మద్దతును గణనీయంగా పెంచాయని అన్నారు.మోత్కూర్



పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుందని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.పార్టీ అభ్యర్థులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గెలిచిన తరువాత కూడా ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. మున్సిపాలిటీ ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు కీలకమని, అందరూ ఏకతాటిపై నిలబడి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షుడు, వార్డు ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాతగుట్టలో వైభవంగా మహా పూర్ణాహుతి, చక్రస్నానం



**యాదాద్రి భువనగిరి బ్యూరో: ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్టలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం మహా వైభవంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా పూర్ణాహుతి, శ్రీ చక్రస్నానం కార్యక్రమాలను ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.గత నాలుగు రోజులుగా లక్ష్మీ ృనరసింహ మూలమంత్రంతో సాగిన హవన కార్యక్రమం సోమవారం జరిగిన మహా పూర్ణాహుతితో ముగిసింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు ధరింపజేసి, వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక సేవలు నిర్వహించారు.అలాగే ఆలయ అర్చకులు, అధికారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవాన్ని ఉల్లాసంగా జరుపుకున్నారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లను విష్ణు పుష్కరిణిలోని ప్రత్యేక మండపానికి తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాపూజ చేశారు.తదుపరి సుదర్శన చక్రానికి ప్రత్యేక పూలమాలలు అలంకరించి, విష్ణు పుష్కరిణిలోని ప్రత్యేక స్థానంలో అర్చకులు, అధికారులు, భక్తుల సమక్షంలో "జై నరసింహా.. జై జై నరసింహ" నినాదాల మధ్య శ్రీ చక్రస్నానాన్ని మహా వైభవంగా ఆచరించారు.ఈ కార్యక్రమంలో డీఈవో దోర్బల భాస్కర శర్మ, అధికారులు సురేందర్ రెడ్డి, ఈ. దయాకర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, శ్రీనాథాచార్యులు, మాధవాచార్యులు, భరత్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి

**గుండాల , ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

గుండాల మండల కేంద్రానికి చెందిన దేవనబోయిన సోమనర్సయ్య, దౌపాటి ప్రసాద్‌లకు చెందిన గొర్రెలు గ్రామ సమీపంలో ఉన్న దొడ్డిలో ఉండగా వీధి కుక్కలు దాడి చేయడంతో దాదాపు 15 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనతో బాధిత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఉదయం దొడ్డికి వెళ్లినప్పుడు గొర్రెలు మృతి చెంది ఉండటాన్ని గమనించిన యజమానులు గ్రామస్తులకు సమాచారం అందించారు.సంఘటన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్, వార్డు సభ్యులు పండుగ ఉపేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. పశువైద్యాధికారికి సమాచారం అందించి పంచనామా నిర్వహించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీధి కుక్కల బెడదతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేసి బాధితులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ముస్త్యాల క్రికెట్ టోర్నీ ప్రారంభం



**రామగిరి, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఒక గొప్ప వేదిక అని ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. సోమవారం ముస్త్యాల గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆమె ప్రత్యేక చొరవ చూపి, టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్‌కు క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని ఆమె కొనియాడారు. యువతను మరింత ఉత్సాహపరిచేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను కూడా ప్రకటించారు. విజేతగా నిలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా 1000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 500 రూపాయలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో ఆడి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని లావణ్య నాగరాజు ఆకాంక్షించారు. ముస్త్యాల యువత ఇలాంటి క్రీడా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త;**



సింగరేణి ఆర్జీ-1 ఎస్ అండ్ పీసీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు అందజేశారు. ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ సోమవారం తన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ-1 ఎస్ అండ్ పీసీ విభాగ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి మాట్లాడుతూ, చెక్‌పోస్టుల వద్ద ఆధునిక వసతులు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, అలాగే సెక్యూరిటీ గార్డులకు అవసరమైన టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు, దుస్తుల సామగ్రి ఇవ్వాలని గతంలో యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తికి స్పందించి యాజమాన్యం సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.చెక్‌పోస్టుల వద్ద ఫర్నిచర్ ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా సిబ్బందికి అవసరమైన సామగ్రి అందజేసిన జనరల్ మేనేజర్‌కు ఏఐటీయూసీ పక్షాన, సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్లు చంద శ్రీనివాస్, మహ్మద్ అక్బర్ అలీ, జమేదార్లు బి. తిరుపతి, మురళీకృష్ణ, బోయిన ఓదెలు, శ్రీనివాస్, మొండయ్య, కె. సదానందం, ఇంటెలిజెన్స్ టీం సభ్యులు రాధాకృష్ణ, మధు, తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫామ్ లను అందజేత



**ఆలేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బి ఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మొదటివార్డు కోమల్ల మోనిక, రెండో వార్డు మోతే కనకమ్మ, ముడవ వార్డు యాట శివకుమార్, నాలుగు వ వార్డు బీజని కళ్యాణి, ఐదవ వార్డు మొరిగాడి మాధవి, ఆరవ వార్డు రాయపురం శ్రీనివాస్, ఏడవ వార్డు బింగి లత, ఎనిమిదవ వార్డు పాశికంటి శ్రీనివాస్, తొమ్మిదవ వార్డు కందుల బాబు, పదవ వార్డు పో రెడ్డి జయ, పదకొండవ వార్డు పంతం కృష్ణ, పండేడు వార్డు మోర్తల సునీత బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు అందజేశామని, ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్, వట్టిపల్లి మొగలి మల్లయ్య,రాయపురం నర్సింహులు, జంపాల దశరథ, వస్పరి బాలయ్య, పిలిఫ్, కుళ్ళ వెంకటేష్, దొంతుల ఎల్లేష్, జాషువా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

ఖాతాదారులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం బ్రాంచ్ మేనేజర్ ముత్తినేని అనూష తెలిపారు. సోమవారము బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సులో మాట్లాడారు. కళాజాత బృందం మ్యాజిక్ షో నిర్వహించి బ్యాంకు సేవలను వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి పథకాలకు అర్హులైన ఖాతాదారులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కళాజాత బృందం నిర్వహించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, జనార్ధన్, కళాకారులు శ్రీను, శాంతారం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో బీజేపీ ఎన్నికల శంఖారావం



**జూలపల్లి,ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, సోమవారం పట్టణంలో కీలక భేటీ నిర్వహించారు.ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా విచ్చేసిన బీజేపీ ఫైర్ బ్రాండ్ నేత రాణి రుద్రమ్మ, జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డిని పార్టీ శ్రేణులు ఘనంగా కలిశారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి పాల్గొని తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.పట్టణాభివృద్ధి, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వార్డు మెంబర్ మడ్డి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు సంగెం వేణుగోపాల్, ఎల్లంకి రాజన్నలు తమ అభిప్రాయాలను నేతలతో పంచుకున్నారు.రాణి రుద్రమ్మ పర్యటనతో స్థానిక కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఈ సందర్భంగా చర్చించారు. ముఖ్యంగా సంపత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు బీజేపీ వైపు మొగ్గు చూపడం విశేషమని, ఇది పార్టీ విజయానికి దోహదపడుతుందని సీనియర్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యమత్యంతో పనిచేసి సుల్తానాబాద్ గడ్డపై కమలం వికసించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## గంజాయిని అమ్మిన, పండించిన చట్ట రీత్య చర్యలు.



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గంజాయిని సేవించిన, అమ్మిన, పండించిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు ఫోర్డ్ కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ 29 ఎన్ 58 78 నెంబర్ గల కారును తనిఖీ చేయగా అందులో 200 గ్రాముల గంజాయి లభించిందని సదర్ గంజాయిని బీబీనగర్ మండలం కొండమడుగు వద్ద కొనుగోలు చేసి తుర్కపల్లి వైపు వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలియజేశారు. నిందితులు చామల అఖిల్ రెడ్డి ,మజోజు ప్రశాంత్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, ఒక ఫోర్డ్ పిస్తా కారు, రెండు మొబైల్ ఫోన్లు ,ఒక బరువు కొలిచే యంత్రము, ఒక బ్యాగు, కొన్ని కవర్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ ,డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ మాదాసు శంకర్ ల పర్యవేక్షణలో ఎస్సై తక్యుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పాపయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**రాజాపేట ఫిబ్రవరి 2, ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి తండ్రి పాపయ్య దశదిన సంతాప కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి పాల్గొన్నారు. పాపయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి పూలమాలవేశారు. మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరారెడ్డిపల్లి విద్యార్థి



**తుర్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం అక్షర తెలుగు మీడియం విభాగంలో జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యం తెలిపారు .ఈ సందర్భంగా డీఈవో సత్యనారాయణ సర్టిఫికెట్, మెమొంటోను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు

# భువనగిరి మున్సిపల్‌పై కమలం దూకుడు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గారి అధ్యక్షతన భువనగిరి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూయాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మున్సిపల్ కేంద్రం రాజకీయంగా అత్యంత కీలకమైనదని తెలిపారు.భువనగిరి మున్సిపల్‌లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు పూర్తి ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థులు గెలుపొందే దిశగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.భువనగిరి పట్టణంలోని మొత్తం 35 వార్డుల్లో 32 వార్డులకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రకటించినట్లు వెల్లడించారు. పోటీ చేసే ప్రతి అభ్యర్థి విజయం సాధించి భువనగిరి పురపాలక సంస్థపై కమలం జెండా ఎగరవేయడమే లక్ష ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ , నర్సింగ్ రావు , సుర్వి శ్రీనివాస్ , చందుపట్ల వెంకటేష్ , యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, పంచదుల బలరాం, చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఇండ్ల సత్యలక్షి ్మ, తిరుమలేష్, ఆకుతోట రామకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.1వ వార్డుకు వులువోగు పద్మ,4వ వార్డు కుగడ్డమీద జ్యోతి మల్లేష్,5వ వార్డుకుఎం.డి. యాస్మిన్,6వ వార్డు కు గాదె మహేష్,7వ వార్డు కుయాట సంతోష్ వెంకటేష్,8వ వార్డు కు కలకొండ అనిత,9వ వార్డు కు కరుపటి రాజు,10వ వార్డుకుఉడుత భాస్కర్,11వ వార్డు కుగంజి బాలమణి,12వ వార్డు కు ఊదరి లక్షి ్మ,13వ వార్డు కు జనగాం కవిత,15వ వార్డుకు మెరుగు లలిత,16వ వార్డు కు భోజన శారద,17వ వార్డు కు అందే విజయ్ కుమార్,18వ వార్డు కుఎర్రవెల్లి నాగరాజు,19వ వార్డుకు బండారి స్వర్ణలత,20వ వార్డు కు పాదరాజు ఉమాశంకర్,21వ వార్డుకు వంగేటి సుచరిత,22వ వార్డు కుబండారు లోకేశ్వరి,23వ వార్డుకు గాయపాక పృథ్వి,24వ వార్డు కురత్నపురం అక్షయ,25వ వార్డు కు మాయ మాధవి,26వ వార్డు కుసాల్వేర్ అనిల్ కుమార్,27వ వార్డు కు ఎం.డి. మహమ్మద్ ఉర్ రహ్మాన్,28వ వార్డు కు చిట్టిపోలు సువర్ణ,29వ వార్డుకు నానంచర్ల స్వప్న,30వ వార్డు కు ఎం.డి. అబ్దుల్ సమద్,31వ వార్డు కు మైలారం సంధ్య,32వ వార్డుకు మేడి సుమలత,33వ వార్డుకుమామి రోజు పవన్ కుమార్,34వ వార్డు కు చందా శ్రీలత,35వ వార్డు కు వల్లబోజు పవన్ కళ్యాణలను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది

## బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడమే లక్ష ్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 32 వార్డులకు అభ్యర్థులను ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ మురళీధర్ గౌడ్ లు మాట్లాడుతూ భువనగిరి కింద పై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త అని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్,జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్,నర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్,చందుపట్ల వెంకటేష్ , యాదిరెడ్డి,చందా మహేందర్ గుప్తా, పంచదుల బలరాం, చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఇండ్ల సత్యలక్షి ్మ, తిరుమలేష్, ఆకుతోట రామకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రకటించిన అభ్యర్థుల వివరాలు1 వార్డు వులువోగు పద్మ,,4 వార్డు గడ్డమీద జ్యోతి




మల్లేష్, 5 వార్డు యాస్మిన్, 6 వార్డు గాదె మహేష్, 7 వార్డు యాట సంతోష వెంకటేష్, 8 వార్డు కలకొండ అనిత,9 వాడు కరుపటి రాజు,10 వార్డు ఉడుత భాస్కర్, 11 వార్డు గంజి బాలమణి, 12 వార్డు ఊదరి లక్షి ్మ, 13 వార్డు జనగాం కవిత, 15 వార్డు మెరుగు లలిత, 16 వార్డు భోజన శారద, 17 వార్డు అందే విజయ్ కుమార్, 18 వార్డు ఎర్రవెల్లి నాగరాజు,19 వార్డు బండారి స్వర్ణలత, 20 వార్డు పాదరాజు ఉమా శంకర్, 21 వార్డు వంగేటి సుచరిత, 22 వార్డు బండారు లోకేశ్వరి, 23 వార్డు గాయపాక పృథ్వి, 24 వార్డు రత్నపురం అక్షయ, 25 వార్డు మాయ మాధవి, 26 వార్డు సాల్వేర్ అనిల్ కుమార్, 27 వార్డు మహమ్మద్ ఖ్బు రహ్మాన్,28 వార్డు చిట్టిపోలు సువర్ణ, 29 వార్డు నానంచర్ల స్వప్న,30 వార్డు అబ్దుల్ సమద్, 31 వార్డు మైలారం సంధ్య,

## విద్యే భవిష్యత్తుకు బాట.. విద్యార్థుల్లో చైతన్యం రగిలించిన ప్రముఖ న్యాయవాది ఎంఏ .రహీం

**గుండాల, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే మూలాధారమని ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఏ రహీం స్పష్టం చేశారు. గుండాల మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉన్నత విద్యపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు.విద్యార్థులు చదువుకునే దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ధారించుకుని, తమ సామర్థ్యానికి అనుగుణంగా టైం టేబుల్ రూపొందించుకుని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఉన్నత చదువులు పూర్తి చేసి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక ఉద్యోగాలు సాధించాలంటే పట్టుదల, నిరంతర శ్రమ తప్పనిసరి అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న అనేక మంది విద్యార్థులు నేడు దేశంలోని అత్యున్నత హోదాల్లో పనిచేస్తున్నారని గుర్తు చేసిన ఆయన, అవకాశాల కొరతను సాకుగా తీసుకోకుండా కష్టపడి చదివితే విజయం తప్పకుండా సాధ్యమని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.నీ చదువు నీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది, అది పూర్తిగా నీ చేతుల్లోనే ఉందని పేర్కొంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాములు, వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు రాజేష్, రమేష్, శ్రీమాన్, రాజు, మహేష్, పీఈటీ మహేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ అభ్యర్థుల టికెట్ కు రేటు

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పురపాలక సంఘం ఎన్నికల పోటీ ఖరీదయి పోయింది. ఒక్కొక్క పార్టీ తలో విధంగా రేటు ఖరారు చేసినట్లు సమాచారం. ప్రధాన పార్టీలో బి.ఫామ్ ఇవ్వడానికి లక్షల్లో రూపాయలు డిపాజిట్ వేయాలనే నిబంధన విధించినట్లు తెలిసింది. మూడు ప్రధాన పార్టీలో ఇదే వ్యవహారం కొనసాగుతోందని ప్రచారం జరుగుతోంది

## మోత్కూర్ మున్సిపాలిటీలో దూసుకుపోతున్న బీఆర్ఎస్..

**గుండాల (మోత్కూరు) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రచారంలో దూసుకుపోతోంది. ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి ప్రచారానికి మరింత ఊపు తీసుకొచ్చింది. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సోమవారం బీఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా గాదరి కిషోర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో కూడా ప్రజా సమస్యలు పేరుకుపోయాయని పేర్కొన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే బీఆర్ఎస్ ఎన్నికల అస్త్రంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలని సూచించారు.బీఫామ్‌ల పంపిణీతో బీఆర్ఎస్ ప్రచారానికి మరింత వేగం వచ్చిందని, మోత్కూర్ పట్టణంలో బీఆర్ఎస్ హవా స్పష్టంగా కనిపిస్తోందని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో అధిక సంఖ్యలో వార్డులను గెలుచుకుని మోత్కూర్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష ్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు అభ్యర్థులుగా వీరికి పార్టీ బీఫాంలను అందజేశారు.1వ వార్డుకు చొల్లేటి నరేష్,2వ వార్డుకు మర్రి మరియమ్మ,3వ వార్డుకు సుల్తాన్ స్వామి ,4వ వార్డుకు కొండ శోభసోంమల్లు,5వ వార్డుకు కోక రేణుకభిక్షం, 6వ వార్డు కుదాసరి తిరుమలేష్, 7వ కువార్డు దొంతోజు శ్రీలత(అభినయ శ్రీనివాస్) ,8వ వార్డు కుకూరపాటి జయమ్మరాములు(బీఆరఎస్, సీపీఎం పొత్తు), 9వ వార్డుకు మన్నె భీమయ్య,10వ వార్డుకు నల్ల మధు,11వ వార్డుకు పసల మరియన్న,12వ వార్డు కు కూరెళ్ల పద్మపరమేష్‌ల కు పార్టీ బీఫాములను అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేశారు.

## అంగన్వాడి పాఠశాలలో అన్న ప్రసన్న ప్రారంభించిన సర్పంచ్

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 2 ప్రభాత వార్త.**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఐదవ అంగన్వాడి కేంద్రంలో సోమార నాడు సర్పంచ్ బీసు ధనలక్షి ్మ చందర్ గౌడ్ పిల్లలకు అన్నప్రసాదం తినిపించి అక్షరాభ్యాసం చేయించారు చిన్నతనంలో అన్న ప్రసన్న ద్వారా పిల్లలు ఆరోగ్యంగా పరిపుష్టిగా ఉంటారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే కళమ్మ అంగన్వాడి టీచర్లు శ్రీవాణి జానకి ఆశా కార్యకర్త ఎండి సాహిని మమత తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల నూతన కమిటీ ఎన్నిక.

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 2 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో చదివిన 19 99 2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులకు సంఘం సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షునిగా పి జలంధర్ రెడ్డి అధ్యక్షుడిగా దేవి రెడ్డి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బొట్ల జ్యోతి పెదగాని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లోడి రవి కుమార్ గౌడ్, కోశాధికారిగా బండారి గోవర్ధన్ మిర్యాల గణేష్ జాయింట్ కార్యదర్శిగా లోడ్ శ్రీలత పరుశురాం శ్రీనివాస్ మామిడి బాగా రెడ్డి సరిత జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు 60 వేల ఆర్థిక సాయం అందజేశారు

## బీఫామ్‌లను అందజేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**



:యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో 12 వార్డుల్లో పోటీ చేస్తున్న టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అభ్యర్థులకు సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బీఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత జరిగిన గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ చైర్మన్ పదవిని దక్కించుకుందని గుర్తు చేశారు. ఈసారి కూడా అధిక సంఖ్యలో వార్డు సభ్యులు గెలిచి మరోసారి చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థులంతా సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కింది అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బీఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు :1వ వార్డు కు మిట్ట నర్సింగ్,2వ వార్డు కు పాపట్ల నరహరి,3వ వార్డు కుకోల కావేరి,4వ వార్డు కు రాచకొండ జ్యోతి,5వ వార్డు కు మానుపాటి పరశురాములు,7వ వార్డు కుఆరే జయమ్మ,8వ వార్డు కు పేరబోయిన సత్యనారాయణ యాదవ్,9వ వార్డు కుదండబోయిన మమత అనిల్,10వ వార్డు కు ఆవుల మమత సాయి,11వ వార్డు కు సయ్యద్ బాబా,12వ వార్డు కు కంసాని కీర్తి స్వామి

## 1వ వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి ఊపుప్రజలే ఊపిరిగా పనిచేస్తా అభివృద్ధే లక్ష్యం

**పల్లెర్ల వెంకగున్నండాల (మోత్కూరు) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, తాను పదవుల కోసం కాకుండా ప్రజా సేవ కోసమే వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నానని తెలిపారు. 1వ వార్డులోని మౌలిక సదుపాయాల లోపాలు, త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలు తనకు పూర్తిగా తెలుసునని చెప్పారు. ప్రజలే తనకు శక్తి, ప్రజలే తన ఊపిరి అని పేర్కొంటూ, ప్రజల మద్దతుతో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 13వ వార్డు వార్డు కౌన్సిలర్ గా కందుకూరి శారదా నాగార్జున్. గెలిపించాలని ప్రచారం.

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**



తిరుమలగిరి 13వ వార్డు అంబేద్కర్ నగర్ కు అండగా ఉంటూ అందుబాటులో ఉంటా ఆదరించండి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కందుకూరి శారదా నాగార్జున్ అన్నారు. సోమవారం నాడు అవార్డులో ఆమె కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొని నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటా, ప్రజా సమస్యలను పరిష్కరిస్తా, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓట్లు వేసి నన్ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి ఓట్లు వేసి ఆదరించి గెలిపించాలని ఆమె వేడుకున్నారు. కార్యక్రమంలో కందుకూరి కృష్ణ, కందుకూరి విశ్వేశ్వర్, కుమారస్వామి, తిరుమలేష్, విష్ణు, గోపాల్ దాస్ రాజు, మద్దెల లారెన్స్, గంట ఉదయ్ అవార్డు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి..అభివృద్ధి చేస్తామంటూ వినూత్న ప్రచారం

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**



మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ, వినూత్న ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కందుకూరి గీత బాబు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. వార్డులో పేరుకుపోయిన సమస్యలన్నంటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు నాయకులు, కొంపల్లిరామ్మూర్తి, పులిమామిడి నరేష్, బోడ భిక్షం, బోడశంకర్, బొండ్ల అర్జున్, పాలబిందేల మహేష్, ఎంగోజు మహేష్. పరశురాములు పులిమామిడి నాగరాజు, కొంపల్లి వెంకటేశ్వర్లు, ఆమనగంటి నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11 వార్డులో ప్రచార నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి.

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన బిఆర్ఎస్ 11 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఏమోజు గోవిందమ్మ రవీందర్ 11వ వార్డు కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే ఈ వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్లు త్వరలోనే పూర్తి చేయిస్తానని ఆమె చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ ఇబ్బంది వచ్చినా నేను ముందుంటానని ఆమె చెప్పారు నన్ను దీవించి 11 వ వార్డు కౌన్సిలర్గా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 11 వార్డ్ ముఖ్య నాయకులు ఏమోజు మధు బేతు రాములు బేతు పులిమామిడి నరేష్ వేల్పుల మహేందర్ చిరబోయిన సైదులు ఎండి నజీర్ కొత్త మహేష్ వేల్పుల లింగన్న వేల్పుల అవిలయ్య చిలకల ఐలయ్య వేల్పుల వైయస్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులుపాల్గొన్నారు.



## సబ్బండ వర్గాల కడుపులు కొట్టిన మోసపూరిత కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

**తుంగతుర్తి. ఫిబ్రవరి 2. ప్రభాతవార్త.**



సబ్బండ వర్గాల ప్రజల కడుపులు కొట్టిన కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి అని సి.పి.ఐ. (ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల కడుపులు కొట్టి బడా బాబుల బొజ్జలు నింపే విధంగా ఉందని విమర్శించారు.దేశాభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించే రంగాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని ఆరోపించారు. విద్యకు ఒక లక్ష 28 వేల 650 కోట్ల బడ్జెట్ నుండి, 1,21949 కోట్లే కేటాయించడం పేదలకు విద్యను దూరం చేయడమేనని అన్నారు . ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వైద్య రంగానికి 98,311 కోట్ల నుండి 94,650 కోట్లు కేటాయించడం అంటే కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ప్రజల ఆరోగ్యం ఎంత హీనమైపోయిందో ఆలోచించండి అని అన్నారు. ఆరు కాలం కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు 1,58,838 కోట్ల నుండి 1,21,949 కోత విధించడాన్ని అన్నదాతపై దాడిగా పరిగణించాల్సి ఉంటుందని తెలియజేసినారు. బడ్జెట్ కు ముందు నుండి గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిని కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం 95 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఈ 95 వేల కోట్లు ప్రస్తుత చెల్లింపులకు సరిపోతుందని, మరి ప్రతి కుటుంబానికి 125 రోజులు పని కల్పించి బడ్జెట్ ఎక్కడ నుంచి తెస్తారని నిలదీశారు. గ్రామీణ ఉపాధి హామీ పనికి వాస్తవానికి మూడు లక్షల కోట్లు అవసరం కాగా 95 వేల కోట్లతో సరిపెట్టుకోమనడం సిగ్గుచేటని దుయ్యబట్టినారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేరుపల లక్ష్మన్న, టి యు సి జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నరసయ్య, జిల్లా కమిటీ సభ్యుడు మామిడి సుధాకర్, రమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 4 వార్డులో ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శకుంతల.

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల శకుంతల సోమవారం నాడు వార్డులో ఇల్లు తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే 4 వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని ఆమె తెలిపారు గతంలో నాలుగో వార్డ్ లో సీసీ రోడ్లు డ్రైనేజీలు చేయిస్తానని ఆమె చెప్పారు దాంతోపాటు మీ అందరికీ అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా నేనుంటానని ఆ మన్నారు ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ అంబయ్య శ్రీధర్ రావు తుమ్మరాజు జయ చందర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా ఆదరించండి

**..తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలోని 14వ వార్డులు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 14 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దుంపల కృష్ణారెడ్డి అన్నారు గతంలో నేను ఉద్యమంలో చేసిన విషయాలు తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలతో పాటు తిరుమలగిరి మండలంలోని ప్రతి ఒక్కరికి తెలుసునానన్నారు తెలంగాణ ఉద్యమంలో ముందుండి జేఏసీ ద్వారా అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి జేఏసీ నడిపించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకువచ్చి గుర్తు చేశారు ఆనాటి గ్రామపంచాయతీలో సర్పంచిని అందరి సహకారంతో గెలిపించుకున్న సంగతి మున్సిపాలిటీ ప్రజలకు తెలుసు అందుకే నన్ను ఆదరించి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు మాటకు కట్టుబడి వ్యక్తిగా మీ అందరికీ నేను మాటే ఇస్తున్నానని ఆయన చెప్పారు ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 14వ వార్డు నుండి పోటీలో నిలబడినాను దయచేసి వార్డు ప్రజలు గమనించి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు మన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సాకారంతో జిల్లా మంత్రుల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తానని ఆయన అన్నారు.

## రిటైర్డ్ హెచ్ఎం బీరవోలు వీరారెడ్డి మృతి

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త):**



అడివెంల గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్.ఎం బీరవోలు వీరారెడ్డి (83) అనారోగ్యంతో సోమవారం తుది శ్వాస విడిచారు. సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా విద్యారంగానికి అంకితభావంతో సేవలందించిన వీరారెడ్డి, శిక్షణలో క్రమశిక్షణకు, విద్యార్థుల పట్ల మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారని గ్రామస్థులు స్మరించుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## నేడు అర్వపల్లి యోగానందుని రథోత్సవం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 02 (ప్రభాత వార్త):**



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ కళ్యాణోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టైగర్ రాంరెడ్డి, దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళవారం స్వామి-అమ్మవార్ల రథోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. దేవాలయ మాడ వీధుల్లో స్వామివారి రథం ఊరేగించగా, రథోత్సవం బ్రహ్మోత్సవాలలో అత్యంత విశిష్టమైన కార్యక్రమంగా నిలుస్తుంది. రథోత్సవం కోసం దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి దామోదర్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, అధికారులు కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు మహారాజు తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.